ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -56 పేజీలు - 8 వెల - 03/- సోమవారం 15 జూన్ 2026

## భారత్‌కు రండి పెట్టుబడులు పెట్టండి

వినూత్న ఆలోచనా ధోరణి భారత్ డీఎన్ఎలోనే వుంది

భారత్ ఇన్నొవేట్స్ కార్యక్రమాన్ని ప్రారంభించిన మోడీ,



2లో.

# నేడు ఢిల్లీలో సేనా గళం

**జాతీయ సమైక్యతపై పవన్ కల్యాణ్ కీలక ప్రసంగం**

**హాజరుకానున్న పార్టీ ప్రజాప్రతినిధులు, నేతలు**





**అమరావతి/న్యూఢిల్లీ, జూన్ 14 రిపబ్లిక్ న్యూస్.**

జాతీయ సమగ్రత దృక్పథంతో 'సేన ప్రస్థానం-జాతీయ సమైక్యత కోసం..' అనే విధానంపై జనసేన సోమవారం దేశ రాజధాని ఢిల్లీలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనుంది. జనసేన పన్నెండేళ్ల ప్రస్థానం, జాతీయ సమైక్యత కోసం ఆ పార్టీ చేస్తున్న కృషిపై చర్చించనున్నారు. పార్టీకి చెందిన ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఏపీ ముఖ్య నేతలతో పాటు తెలంగాణ నేతలు, కర్ణాటక, తమిళనాడు, కేరళ నుంచి ఇటీవల పార్టీలో చేరిన సభ్యులు హాజరవుతారు. ఈ సమావేశంలో పాల్గొనేందుకు జనసేన అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో పాటు సీనియర్ నేత నాదెండ్ల మనోహర్ ఆదివారం సాయంత్రం ఢిల్లీ చేరుకున్నారు. ప్రాంతీయతను విస్మరించని జాతీయవాదం, భాషలను గౌరవించే సంప్రదాయం, సంస్కృతులను కాపాడే సమాజం వంటి సిద్ధాంతాలను పాటించే పార్టీగా ఈ ప్రత్యేక సమావేశం

## శుభకార్యానికి వెళ్లొస్తూ.. మృత్యు ఒడిలోకి...

**కృష్ణా నదిలో పడవ బోల్తా : నలుగురు దుర్మరణం ఆరుగుర్ని రక్షించిన గ్రామస్తులు**



**హైదరాబాద్,జూన్ 14 రిపబ్లిక్ న్యూస్.** ఎపిలోని పల్నాడు జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆదివారం జిల్లాలోని కోనూరు గ్రామ సమీపంలో కృష్ణా నదిలో ప్రయాణికులతో వెళ్తున్న ఒక పడవ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నలుగురు వ్యక్తులు నదిలో గల్లంతవగా, స్థానికులు,

మిగతా2లో...

## సింగరేణిపై డేగ కన్ను వేస్తే ఊరుకోం..

● కార్మికుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే క్షమించం రాజకీయ స్వార్థం కోసం ప్రతిష్టను దెబ్బతీయొద్దు ● దోపిడీదారులకు సింగరేణిలో ఎలాంటి స్థానం లేదు : ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



**నస్పూర్,జూన్ 14 రిపబ్లిక్ న్యూస్.** సింగరేణి కార్మికుల శ్రమను, వారి ఆత్మగౌరవాన్ని తక్కువ చేసి మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులు తమ రాజకీయ స్వార్థం కోసం సింగరేణి సంస్థ ప్రతిష్టను దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారని అన్నారు. మంచిర్యాల జిల్లా పర్యటనలో భాగంగా జిల్లాలోని శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ మైనింగ్‌ను మంత్రి శ్రీధర్‌బాబు, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు, సింగరేణి మిగతా2లో...



## సింగపూర్‌కు ముఖ్యమంత్రి

**నేడు ఆ దేశ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో భేటీ**

దిగ్గజ వ్యాపార సంస్థలతోనూ సమావేశాలు

రేపు వరల్డ్ సిటీస్ సమ్మిట్, సీఐఐ రోడ్‌షోకు హాజరు

ఏపీలోని అవకాశాలు, ప్రభుత్వ విధానాలు, ప్రోత్సాహకాల గురించి వివరించనున్న సీఎం

2లో.



## తెలంగాణలో రాబోవు 3,4 రోజులు వర్షాలు..

**హైదరాబాద్,జూన్ 14 రిపబ్లిక్ న్యూస్.:**రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలే... కొన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం 3040 కి.మీ ఈదురుగాలులు వీచే ఛాన్స్.. 18, 19.20 మిగతా2లో...

## హైదరాబాద్ జ్ఞాపకాల ప్రవాహం 'మూసీ'

**నగర ఆత్మ 'సాలార్ జంగ్ మ్యూజియం': 75వ వార్షికోత్సవంలో భట్టి విక్రమార్క**



**హైదరాబాద్,జూన్ 14 రిపబ్లిక్ న్యూస్.:** ఏదైనా ఒక నగరం కొన్ని సంస్థలను నిర్మిస్తే, మరికొన్ని సంస్థలు ఆ నగర ఆత్మను నిర్మిస్తాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సాలార్ జంగ్ మ్యూజియం హైదరాబాద్ ఆత్మకు ప్రతిరూపమని ఆయన వ్యాఖ్యానించారు. ఆదివారం హైదరాబాద్‌లోని సాలార్ జంగ్ మ్యూజియం 75వ వసంతాల వేడుకలతోపాటు, మీర్ యూసుఫ్ అలీఖాన్ (సలార్ జంగ్-3) 137వ జయంతి ఉత్సవాల్లో డిప్యూటీ సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచాన్ని ఒడిసిపట్టిన మహోన్నత వ్యక్తి సాలార్ జంగ్-3 అని గుర్తు చేశారు. 'సాధారణంగా మనం మన కళ్ళజోడు, మొబైల్ ఫోన్, కార్ కీస్ లాంటి చిన్న వస్తువులనే మర్చిపోతుంటాం. కానీ సాలార్ జంగ్-3 ఏకంగా ప్రపంచ నాగరికతలనే భద్రపరిచారు. 43 వేల కళాఖండాలను సేకరించారు. అదీ కళలపై ఆయనకున్న అపారమైన భక్తి. ప్రపంచంలోని అరుదైన సౌందర్యాన్ని, చరిత్రను తన సొంత నిధుల నుంచి సేకరించారు. వాటన్నింటినీ ప్రజల ఆస్తిగా మార్చారు. ఈ మ్యూజియంలో హిందువుల కాంస్య విగ్రహాలు, పవిత్ర ఖురాన్ ప్రతిమలు, క్రైస్తవ మడోన్నా శిల్పాలు, బౌద్ధ కళాఖండాలు ఒకే చోట కొలువై ఉన్నాయి. విష్ణుమూర్తి దశావతారాలు, ఖురాన్ శ్లోకాలు కలిసి ఉన్న ఆచార వస్తువులు ఇక్కడి ప్రత్యేకత. ఇది లౌకికత్వానికి సజీవ సాక్ష్యం. ఇదే దక్కన్ గంగా-జమునా తెహజీబ్' అని గుర్తు చేశారు. మ్యూజియం పక్కనే ప్రవహించే మూసీ నది అంటే హైదరాబాద్ జ్ఞాపకాల ప్రవాహం అని మిగతా2లో...

## సిఎం రేవంత్ కీలక నిర్ణయం..

**విద్యార్థులకు నాణ్యమైన సామగ్రితో కూడిన కిట్**

**హైదరాబాద్,జూన్ 14 రిపబ్లిక్ న్యూస్.** రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన సామగ్రితో కూడిన కిట్‌ను రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తోంది. ఇందులో యూనిఫాంతో పాటు తెల్లని బూట్లు, తెల్లని సాక్సులు ఉంటాయి. గతంలో బిసి గురుకులాల్లోని విద్యార్థులకు మాత్రమే బూట్లు ఇచ్చేవారు. ఈ దఫా అన్ని రకాల యాజమాన్యాల్లోని విద్యార్థులకు బూట్లను రాష్ట్ర ప్రభుత్వం

మిగతా2లో...



## రేవంత్ సర్కార్ సహకరిస్తున్నందునే కేంద్రం నుంచి నిధులు: బండి



2లో

# సింగపూర్‌కు ముఖ్యమంత్రి

**నేడు ఆ దేశ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో భేటీ**

**దిగ్గజ వ్యాపార సంస్థలతోనూ సమావేశాలు**

**రేపు వరల్డ్ సిటీస్ సమ్మిట్, సీఐఐ రోడ్‌షోకు హాజరు**

**ఏపీలోని అవకాశాలు, ప్రభుత్వ విధానాలు, ప్రోత్సాహకాల గురించి వివరించనున్న సీఎం**



**అమరావతి,జూన్ 14 రిపబ్లిక్ న్యూస్.** రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేలా వాణిజ్య, పారిశ్రామిక సంస్థలను ఒప్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదివారం సింగపూర్ పర్యటనకు వెళ్లారు. దిగ్గజ వ్యాపార సంస్థల ప్రతినిధులతో ఆయన వరుస సమావేశాలు కానున్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలు, పెట్టుబడులు పెట్టేందుకు ప్రతిపాదనలు వచ్చిన వెంటనే ఆమోదించడం, పరిశ్రమలు స్థాపించేవరకు అందిస్తున్న సహకారం గురించి సింగపూర్ ప్రభుత్వంతో పాటు వాణిజ్య, పారిశ్రామిక సంస్థల యాజమాన్యాలకు ముఖ్యమంత్రి వివరించనున్నారు. సోమవారం సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్‌తోనూ, పారిశ్రామికవేత్తలతోనూ సమావేశమవుతారు. మంగళవారం వరల్డ్ సిటీస్ సమ్మిట్‌లోనూ, సీఐఐ నిర్వహించే రోడ్‌షోలోనూ పాల్గొంటారు. వరల్డ్ సిటీస్ సమ్మిట్‌లో వాణిజ్య, పారిశ్రామిక దిగ్గజ సంస్థలతో 'వన్ టు వన్' సమావేశాలు నిర్వహించనున్నారు. సీఐఐ నిర్వహించే రోడ్‌షోలోనూ ప్రత్యేకంగా సమావేశమవుతారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలు, సహజ వనరులు, ఎలక్ట్రానిక్ రంగ పరిశ్రమలకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యం, ప్రోత్సాహకం వంటి అంశాల గురించి సింగపూర్ పారిశ్రామిక, వాణిజ్య దిగ్గజ సంస్థలకు సీఎం వివరించనున్నారు. ప్రధానంగా బ్లాక్ చెయిన్ ఆర్థిక సంస్థలకు రాష్ట్రం గమ్యస్థానమని తెలియజేయనున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా గడచిన రెండేళ్లలో రాష్ట్రానికి వచ్చిన పారిశ్రామిక, వాణిజ్య పెట్టుబడుల గురించి అక్కడి సంస్థలకు సీఎం వివరించనున్నారు.

## సింగరేణిపై డేగ కన్ను వేస్తే ఊరుకోం..

(మొదటి పేజీ తరువాయి)

సీ అండ్ ఎండీ బుద్ధ ప్రకాష్‌తో కలిసి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన ఓపెన్ హౌస్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించారు. మైన్ పరిసరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడంతోపాటు అక్కడ అమలవుతున్న భద్రతా ప్రమాణాలు, బొగ్గు రవాణాకు సంబంధిం చిన లెక్కలను అధికారులను అడిగి తెలుసుకున్నా రు. అనంతరం డిప్యూటీ సీఎం మాట్లాడుతూ .. కార్మికుల శ్రమను అవమానిస్తే సహించేది లేదన్నారు.సింగరేణి సంస్థపై జరుగుతున్న ప్రచారంలో ఏది నిజం, ఏది అబద్ధమనే వాస్తవాలను ప్రజలముందుకు తీసుకురావాలనే ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించినట్టు చెప్పారు. బీఆర్ఎస్ నాయకుల వ్యక్తిగత ప్రయోజనాలు, స్వార్థ ప్రయోజనాల కోసమే అసత్యాలు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ప్రజాప్రభుత్వం చెప్పేది కేవలం నిజాలు మాత్రమేనని, ఆ నిజాన్ని ప్రజల ముందుంచడమే తమ బాధ్యతని అన్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధి లో కార్మికుల చెమట, కఠోర శ్రమ దాగి ఉన్నాయని, వారి ఆత్మగౌరవాన్ని అపహాస్యం చేసేలా ఎవరు వ్యాఖ్యలు చేసినా సహించేది లేదని అన్నారు. సింగరేణి కేవలం ఒక సంస్థ మాత్రమే కాదని, యావత్ తెలంగాణ ప్రజల ఆస్తి అని అన్నారు. ఇక్కడి వనరులు, ఈ వ్యవస్థ, ఈ శక్తి అంతా ప్రజల నుంచి వచ్చిందేనని తెలిపారు. భవిష్యత్తులోనూ సింగరేణి సంస్థ అత్యంత పారదర్శకంగా ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు.శ్రీరాంపూర్ ఓసీ మైన్ నిర్దేశించుకున్న లక్ష్యాల ప్రకారం మరో 28 సంవత్సరాలపాటు ఇక్కడ బొగ్గు ఉత్పత్తి కొనసాగే అవకాశం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. సింగరేణి సంస్థలో జరుగుతున్న ప్రతి ప్రక్రియ అత్యంత ఆధునికంగా, కంప్యూటరైజ్డ్ విధానంలో పారదర్శకంగా సాగుతోందని అన్నారు. కార్మికుల ఆరోగ్యం, పిల్లల చదువు, వారి భవిష్యత్తుపై సింగరేణి యాజమాన్యం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఇప్పటికే స్థానికంగా ఉన్న పాఠశాలలను అప్‌గ్రేడ్ చేయడానికి అవసరమైన నిధులను మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణప్రాంతాల్లో క్యాన్సర్ మహమ్మారి విస్తరిస్తోందన్న నివేదికల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైందన్నారు. ప్రాథమిక దశలోనే క్యాన్సర్‌ను గుర్తించి చికిత్స అందించేం దుకు వీలుగా పూర్తి ఆధునిక పరికరాలతో కూడిన 'క్యాన్సర్ స్క్రీనింగ్ బస్సులను' మంజూరు చేస్తున్నా మన్నారు. ఈ బస్సులు ఊరూరా తిరిగి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తాయని తెలిపారు. వ్యాధి లక్షణాలు ప్రారంభ దశలోనే గుర్తిస్తే త్వరితగతిన చికిత్స అందించేలా చర్యలు తీసుకోవచ్చన్నారు. సింగరేణి కార్మికులకు ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే వారి కుటుంబాలను ఆదుకునేందుకు దేశంలోనే మొట్టమొదటిసారిగా రూ.1.25 కోట్ల ప్రమాద బీమా పథకాన్ని ప్రవేశ పెట్టామన్నారు. కార్మికుల పిల్లల ఉన్నత ఆశయాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమపాళ్లలో మేళవించి సింగరేణిని ముందుకు తీసుకువెళతామని స్పష్టం చేశారు.

# భారత్‌కు రండి- పెట్టుబడులు పెట్టండి

**నైస్ (ఫ్రాన్స్) :జూన్ 14 రిపబ్లిక్ న్యూస్.** వినూత్న ఆలోచనా ధోరణులకు, ఆవిష్కరణలకు, అభివృద్ధికి భారత్ ఒక గమ్యం వంటిదని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. నైస్‌లో భారత్ ఇన్నొవేట్స్ 2026 కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. "ప్రతి ఒక్క పెట్టుబడిదారుడు, ప్రతి యూనివర్సిటీ, పరిశోధనా సంస్థ, ప్రతి పారిశ్రామికవేత్త అందరూ కూడా భారత్‌కు రావాలని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాను. భారత్‌లో రూపకల్పన చేయండి, భారత్‌లో అభివృద్ధి పరచండి, ప్రపంచం కోసం పరిష్కారాలను సృష్టించండి." అని మోడీ పేర్కొన్నారు. మోడీతో కలిసి ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ద్వైపాక్షిక సంబంధాలు, సాంకేతికత రంగంలో విశ్వాసం, సహకారం అనే అంశాలపై ఇరువురు నేతలు ప్రధానంగా దృష్టి కేంద్రీకరించారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, విదేశాంగ మంత్రి జై శంకర్, నైస్ మేయర్ పాల్గొన్నారు. ప్రధాని మోడీ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, దశాబ్ద కాలం క్రితమే భారత్‌ను సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునే దేశంగా పరిగణించారని, ఇప్పుడు సాంకేతికతను అందించే దేశంగా ఆవిర్భవించిందని చెప్పారు. రోదసీ రక్షణ పరిశ్రమల కార్యకలాపాల గురించి ప్రస్తావిస్తూ, భారత్‌లో ఆవిష్కరణ వ్యవస్థ కోసం తాను పాటు పడినట్లు మోడీ పేర్కొన్నారు.

అణువిద్యుత్ రంగంలో ప్రైవేటు రంగ ప్రాతినిధ్యాన్ని అనుమతిస్తూ, శాంతి చట్టం ద్వారా ఇటీవల తీసుకువచ్చిన మార్పులను ప్రస్తావించారు. దీనివల్ల పరిశుద్ధ ఇంధనం, అధునాతన రియాక్టర్లు, అత్యాధునిక పరిశోధనా రంగాల్లో కొత్త అవకాశాలు సృష్టించాయన్నారు. భారత్, ఫ్రాన్స్‌ల మధ్య సంబంధాలు పరస్పర నిబద్ధత, స్ఫూర్తి, విలువలు, దార్శనికతతో కూడి వుంటాయని అన్నారు. విశ్వసనీయమైన, అందరినీ కలుపుకుని పోయే, మానవ సంక్షేమమే లక్ష్యంగా వుండే సాంకేతికతల కోసం ప్రపంచ దేశాలు ఎదురుచూస్తున్నాయన్నారు. బహుళవాదంలో, నిజమైన భాగస్వామ్యాల్లో భారత్, ఫ్రాన్స్‌లకు విశ్వాసం వుందని మాక్రాన్ అన్నారు. అలాగే కృత్రిమ మేథస్సుకు సంబంధించి పరస్పర సహకారాన్ని కూడా గౌరవించాల్సి వుందని వ్యాఖ్యానించారు. విశ్వసనీయమైన భాగస్వాములు కావాలని ప్రపంచం కోరుకుంటుందని, భారత్ అటువంటిదాన్ని అందిస్తోందని అన్నారు. భారత్ అంటే వినూత్న ఆవిష్కరణలు, సాంకేతిక విప్లవాల దేశమని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి మాక్రాన్ ప్రసంగించారు. ఎఐ, సాంకేతికతకు ఉత్తమ గమ్యస్థానం ఫ్రాన్స్ అని పేర్కొన్నారు. 'మేక్ ఇన్ ఇండియా'ను మనం గౌరవించాలని, అందులో మనం కూడా భాగస్వాములం కావాలనని అన్నారు. రెండు రోజుల పాటు సాగే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ప్రధాని మోడీ, అధ్యక్షుడు మాక్రాన్‌లు ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

# హైదరాబాద్ జ్ఞాపకాల ప్రవాహం 'మూసీ'

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. ఎన్నో ఏండ్లుగా నిర్లక్ష్యానికి గురైన మూసీ నదిని ప్రక్షాళన చేసి, లండన్ లోని థేమ్స్, పారిస్ లోని సీన్ నది తరహాలో అంతర్జాతీయ స్థాయి రివర్ ఫ్రంట్‌గా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. సాలార్ జంగ్ మ్యూజియం కేవలం ఒక ఒంటరి భవనంగా కాకుండా అభివృద్ధి చెందిన మూసీ రివర్ ఫ్రంట్‌కు ఒక సాంస్కృతిక కిరీటంగా మారబోతోందన్నారు. పర్యాటకులు నది గుండా ప్రయాణిస్తూ, ఇక్కడి వారసత్వ వీధుల్లో నడుస్తూ, చారిత్రక కళాఖండాలను వీక్షించేలా ఒక అద్భుతమైన ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ అంటే కేవలం చార్మినార్ మాత్రమే కాదు.. సైబర్ టవర్స్ నగరం కూడా అన్నారు. క్వాంటం కంప్యూటింగ్ అంతే వేగంగా ఎదుగుతోందన్నారు. బిర్యానీతోపాటు బయోటెక్నాలజీ, ఐటీ, ఫార్మా రంగాల్లో గ్లోబల్ పవర్‌హౌస్‌గా ఉన్నామని తెలిపారు. చార్మినార్, గోల్కొండ, కుతుబ్ షాహీ సమాధులు, చౌమహల్లా, ఫలక్‌నుమా ప్యాలెస్‌లతో కూడిన ఓల్డ్ సిటీ హెరిటేజ్ సర్క్యూట్‌ను సలార్ జంగ్ మ్యూజియంతో అనుసంధానిస్తామన్నారు.మెరుగైన రవాణా సౌకర్యాలు, నైట్ టూరిజం, తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో గైడెడ్ వాక్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.

వారసత్వం అనేది కేవలం గర్వపడటానికే కాదు.. స్థానిక గైడ్‌లు, కళాకారులు, హోటళ్లు, రవాణా రంగాల ద్వారా వేలాది మందికి జీవనోపాధి కల్పించడానికి ఉపయోగపడాలని చెప్పా రు. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం, కరీంనగర్, మహబూబ్‌నగర్, నల్లగొండ, వరంగల్ వరకు ప్రతి విద్యార్థి ఈ మ్యూజియాన్ని సందర్శించి 'ఇది నా ఆస్తి'అనే ఆత్మవిశ్వాసాన్ని పొందాలన్నారు. హైదరాబాద్‌కు ఐటీ, బిజినెస్ పనుల మీద వచ్చే గ్లోబల్ ఇన్వెస్టర్లు కేవలం బోర్డ్‌రూమ్‌లకే పరిమితం కాకుండా.. కనీసం ఒక రోజు సాలార్ జంగ్ మ్యూజియాన్ని సందర్శించి, చార్మినార్ వద్ద ఇరానీ చాయ్ తాగి ఇక్కడి సంస్కృతిని ఆస్వాదించాలని సూచించారు. మన బిర్యానీ, హలీమ్, చాయ్ కేవలం ఆహార పదార్థాలు కావు.. తెలంగాణ సాంస్కృతిక ఆర్థిక వ్యవస్థకు మూలస్థంభాలన్నారు, ఈ 75 ఏండ్ల ప్రయాణంలో మ్యూజియాన్ని కాపాడుకుంటూ వస్తున్న క్యూరేటర్లు, కన్సర్వేటర్లు, సెక్యూరిటీ, క్లీనర్లు, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కు డిప్యూటీ సీఎం కృతజ్ఞతలు తెలిపారు.ఏదైనా ఒక నగరం కొన్ని సంస్థలను నిర్మిస్తే, మరికొన్ని సంస్థలు ఆ నగర ఆత్మను నిర్మిస్తాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కానీ సాలార్ జంగ్-3 ఏకంగా ప్రపంచ నాగరికతలనే భద్రపరిచారు. 43 వేల డాలను సేకరించారు. అదీ కళలపై ఆయనకున్న అపారమైన భక్తి. ప్రపంచంలోని అరుదైన సౌందర్యాన్ని, చరిత్రను తన సొంత నిధుల నుంచి సేకరించారు. వాటన్నింటినీ ప్రజల ఆస్తిగా మార్చారు.ఇదే దక్కన్ గంగా-జమునా తెహజీబ్' అని గుర్తు చేశారు. మ్యూజియం పక్కనే ప్రవహించే మూసీ నది అంటే హైదరాబాద్ జ్ఞాపకాల ప్రవాహం అని అన్నారు. ఎన్నో ఏండ్లుగా నిర్లక్ష్యానికి గురైన మూసీ నదిని ప్రక్షాళన చేసి, లండన్ లోని థేమ్స్, పారిస్ లోని సీన్ నది తరహాలో అంతర్జాతీయ స్థాయి రివర్ ఫ్రంట్‌గా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. సాలార్ జంగ్ మ్యూజియం కేవలం ఒక ఒంటరి భవనంగా కాకుండా అభివృద్ధి చెందిన మూసీ రివర్ ఫ్రంట్‌కు ఒక సాంస్కృతిక కిరీటంగా మారబోతోందన్నారు.

## శుభకార్యానికి వెళ్లొస్తూ.. మృత్యు ఒడిలోకి...

(మొదటి పేజీ తరువాయి)

పోలీసులు జరిపిన గాలింపు చర్యల్లో నలుగురి మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతి చెందిన వారిలో ముగ్గురు చిన్నారులు ఉన్నారు. మృతులను గంధం సంధ్య (9), గంధం సైనీ (10), బత్తుల కార్తీక్ (12), కొనత చైతన్య (28)గా అధికారులు గుర్తించారు.పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం పది మంది బంధువులు కోనూరులో జరిగే ఒక శుభకార్యానికి హాజరయ్యేందుకు పడవపై కృష్ణానది దాటి వెళ్లారు. వేడుక ముగిసిన తరువాత అదే పడవపై తిరుగు ప్రయాణమయ్యా రు. నది మధ్యలోకి రాగానే ఒక్కసారిగా పడవ నియంత్రణ కోల్పోయి నీటిలో బోల్తా పడింది. అందులో ఉన్న వారంతా నీట మునిగిపో యారు. ఇది గమనించిన స్థానిక మత్స్యకారులు, గ్రామస్థులు వెంటనే నదిలోకి దూకి ఆరుగురిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, రెవెన్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని స్థానికులతో కలిసి మిగిలిన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో నలుగురి మృతదేహాలు వెలికితీశారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు పిల్లలు కళ్లముందే నదిలో మునిగి ప్రాణాలు కోల్పోవడంతో వారి బాధ వర్ణనాతీతం.

## తెలంగాణలో రాబోవు 3,4 రోజులు వర్షాలు..

(మొదటి పేజీ తరువాయి)

తేదీలలో భారీ వర్షాలు... ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరిక మన తెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రవ్యాప్తంగా నైరుతి రుతుపవనాల నెమ్మదిగా కదులుతున్నాయని వాతావరణ శాఖ పేర్కొంది. రాగల 3,4 రోజులు రాష్ట్రంలో తేలికపాటి నుం చి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆదివారం విడుదల చేసిన నివేదిక ప్రకారం నైరుతి రుతుపవనాల ఉత్తర పరిమితి ప్రస్తుతం హర్నై, సోలాపూర్ మీదుగా తెలంగాణలోని హైదరా బాద్, భద్రాద్రి కొత్తగూడెం, అటుపై కళింగపట్నం, పారాదీప్, ముజఫర్‌పూర్ మీదుగా కొనసాగుతోంది. రాబోయే 4 నుంచి 5 రోజులలో తెలం గాణలోని మిగిలిన ప్రాంతాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, జార్ఖండ్, బీహార్, దక్షిణ ఛత్తీస్‌గఢ్‌లోని మరికొన్ని ప్రాంతాలకు రుతుపవనాలు మరింత ముం దుకు సాగడానికి పరి స్థితులు పూర్తిగా అనుకూలంగా ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు.ఈనెల 18, 19,20 తేదీల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. గరిష్ఠ ఉష్ణోగ్రతల్లో మరో 3 రోజులపాటు మార్పు ఉండదని పేర్కొంది. సోమవారం కొన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని 30-40 కి.మీ. వేగంతో ఈదు రుగాలులు వీచే అవకాశం ఉందని వెల్లడించింది. బలహీ నపడిన ఆవర్తనం ప్రస్తుతం వాతావరణ పరిస్థితులను పరిశీలిస్తే దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్‌కు ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతం నుంచి నైరుతి బంగాళాఖాతం మీదుగా దక్షిణ తమిళనాడు వరకు, సముద్ర మట్టానికి 3.1 నుంచి 4.5 కిలోమీటర్ల ఎత్తు మధ్య ఒక ద్రోణి విస్త రించి ఉంది. దీని ప్రభావంతో రాష్ట్రంలోకి తగినంత తేమ గాలులు వీస్తున్నాయి. మరోవైపు, దక్షిణ తెలంగాణ పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టా నికి 3.1 కిలో మీటర్ల ఎత్తులో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం క్రమంగా బలహీనపడినట్లు వాతావరణ కేంద్రం విశ్లేషిం చింది. ఈ వాతావరణ మా ర్పుల నేపథ్యం లో తెలంగాణలో రానున్న మూడు రోజుల పాటు వాతావరణం చల్లబడనుంది. సోమ, మంగళవారాల్లో రాష్ట్రంలోని పలు జిల్లాలలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక ఉష్ణోగ్రతల విషయానికి వస్తే రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలలో రానున్న మూడు రోజులలో పెద్దగా మార్పులు ఏమీ ఉండవని, ఎండల తీవ్రత తగ్గి సాధారణ ఉష్ణోగ్రతలు నమోద వుతా యని పేర్కొన్నారు. గంటకు 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వర్ష సూచనతో పాటు వాతావరణ కేంద్రం రాష్ట్ర ప్రజలకు పలు హెచ్చరి కలు జారీ చేసింది. సోమ, మంగళవారాల్లో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్య ంగా గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు, ప్రయాణికులు ఉరుములు, మెరుపులు వచ్చే సమయంలో చెట్ల కింద, విద్యుత్ స్తంభాల వద్ద ఆశ్రయం పొందకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## రేవంత్ సర్కార్ సహకరిస్తున్నందునే కేంద్రం నుంచి నిధులు: బండి

**హైదరాబాద్,జూన్ 14 రిపబ్లిక్ న్యూస్.** రెండు చేతులు కలిస్తే చప్పట్లు కేంద్రం, రాష్ట్రాలు కలిస్తే అభివృద్ధి అని కేంద్రమంత్రి బండిసంజయ్ తెలిపారు. గత ప్రభుత్వ మూర్ఖత్వంతో తెలంగాణ నష్టపోయిందని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బండిసంజయ్ పర్యటించారు. ఆది శ్రీనివాస్‌తో కలిసి వేములవాడ సిరికొండ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ సర్కార్ సహకరిస్తున్నందునే కేంద్రం నుంచి నిధులు వస్తున్నాయని, రోడ్ కోసమే రూ. 10 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలియజేశారు. గ్రామాలను మండలాలు, నియోజక వర్గాలకు కనెక్ట్ చేసేలా రోడ్ల నిర్మాణం జరుగుతుందని, ఏడేళ్లలో రూ. 22 వేల కోట్ల నిధులు తెచ్చామని, స్థానిక ఎమ్మెల్యేల సహకారంతో కరీంనగర్ సెగ్మెంట్ ను అభివృద్ధి చేస్తున్నామని బండి సంజయ్ పేర్కొన్నారు.

## సిఎం రేవంత్ కీలక నిర్ణయం..

**(మొదటి పేజీ తరువాయి)**అందజేస్తోంది. అలాగే బిసి,ఎస్‌సి, ఎస్‌టిమైనారిటీ గురుకుల పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, పట్టణ గురుకుల పాఠశాలల విద్యార్థులకు బెల్టు, ఐడీ కార్డు, టై, స్కూల్ బ్యాగు, బూట్లు (నలుపు, తెలుపు -సాక్సులతో), బెడ్డింగ్ సామగ్రి, ప్లేటు, గ్లాసు, కటోరా, ట్రంక్ బాక్సు, పీటీ డ్రెస్, నైట్ డ్రెస్, ట్రాక్ సూట్‌తో కూడిన సంపూర్ణమైన కిట్‌ను రాష్ట్ర ప్రభుత్వం అందజేయనుంది. మైనారిటీ గురుకులాల్లోని విద్యార్థులకు తొలిసారిగా ట్రాక్ సూట్, నైట్ డ్రెస్‌లను రాష్ట్ర ప్రభుత్వం అందజేయనున్నది. ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ పాఠశాలల్లోని విద్యార్థులకు తొలిసారిగా నల్లటి బూట్లు, బెల్టును రాష్ట్ర ప్రభుత్వం అందజేయనుంది.ఇంటర్ విద్యార్థులకు బ్యాగు, బెల్టు, టై, బూట్లు, సాక్సులు గత ప్రభుత్వాలు ఇప్పటివరకు ప్రభుత్వాలు పాఠశాలలకే పెద్దపీట వేశాయి. కానీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యార్థులపైనా ప్రత్యేకంగా దృష్టిసారించింది. రాష్ట్ర చరిత్రలో గతంలో ఎన్నడూలేని విధంగా తొలిసారి ప్రభుత్వం జూనియర్ కళాశాలల్లోని సుమారు 2 లక్షల మంది విద్యార్థులకు కాలేజీ బ్యాగు, బెల్టు, టై, నల్లటి బూట్లు, సాక్సులు అందజేయనుంది. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లోని విద్యార్థులకు సంబంధించిన పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు ఇప్పటికే ఆయా సంస్థలకు చేరాయి.తొలి వారంలోనే వాటి పంపిణీ పూర్తి కానుంది. విద్యార్థులకు యూనిఫాంతో పాటు అందజేసే బూట్లు, సాక్సులు, టైలు, బెల్టులు, గురకుల్లాలోని విద్యార్థులకు అందజేసే దుప్పట్లు, ప్లేట్లు, గ్లాస్లు ప్రతి ఒక్కటి నాణ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ టెండర్లను పిలిచింది. మిగిలిన ఆర్డర్లను టిజిఎస్‌సిఒ, టిజిఎల్‌ఐపిసి, తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ టిజిటిపిసిలకు రాష్ట్ర ప్రభుత్వం అప్పజెప్పింది. ఈ మొత్తానికి రాష్ట్ర ప్రభుత్వం వ్యయం చేస్తున్నది రూ.687.78 కోట్లు మాత్రమే.

## నేడు ఢిల్లీలో సేనా గళం

**(మొదటి పేజీ తరువాయి)**నిర్వహిస్తున్నట్లు జనసేన ఓ ప్రకటనలో పేర్కొంది. గత పుష్కర కాలంగా జాతీయ సమైక్యత కోసం జనసేన ప్రస్థానం ఏ విధంగా కొనసాగింది, జాతీయ సమైక్యతపై పార్టీ ఎలాంటి భావజాలంతో పనిచేస్తుందో పవన్ కల్యాణ్ వివరించనున్నారని పేర్కొంది. జాతీయతకు కేంద్ర బిందువైన దేశ రాజధానిలో ఈ సమావేశంలో ఏర్పాటు చేసినట్లు తెలిపింది. ప్రాంతీయతకు విలువ ఇస్తూనే జాతీయ సమగ్రత కోసం ఒక రాజకీయ పార్టీగా ఎలా నిలబడాలి? వర్తమాన పరిస్థితుల్లో సమైక్యంగా నిలవాల్సిన ఆవశ్యకతతో పాటు జాతీయ రాజకీయాలపై నాయకులకు పవన్ దిశానిర్దేశం చేస్తారని వెల్లడించింది. కాగా, ఈ సమావేశం ప్రారంభానికి ముందు పవన్ కల్యాణ్ జాతీయ యుద్ధస్మృతి స్థలంలో అమర జవాన్లకు శ్రద్ధాంజలి ఘటిస్తారు.

# దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

## రూ.4 కోట్ల విలువైన సహాయక పరికరాల పంపిణీ - సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్న ప్రజా నాయకురాలికి ప్రశంసల వెల్లువ

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 14)**
దివ్యాంగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ రూ.4 కోట్ల విలువైన సహాయక పరికరాలను పంపిణీ చేసిన నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి సేవలను పలువురు అభినందిస్తున్నారు. అవసరంలో ఉన్న దివ్యాంగులకు అవసరమైన పరికరాలను అందించి వారి జీవితాల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపడంలో ఆమె కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడుతున్నారు.ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న డాక్టర్ శబరి, దివ్యాంగుల సమస్యలను గుర్తించి వారికి చేయూతనందించడం ద్వారా ఆదర్శ నాయకురాలిగా నిలుస్తున్నారని రాయలసీమ ఉద్యమ యువ నాయకులు పేర్కొన్నారు. ఆమె చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా వేలాది మంది లబ్ధిదారులు



ప్రయోజనం పొందారని తెలిపారు.
డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా, పార్లమెంట్ సభ్యురాలిగా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తున్న డాక్టర్ బైరెడ్డి శబరి సేవలు నంద్యాల జిల్లాకు గర్వకారణమని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాయలసీమ



ఉద్యమ యువ నాయకుడు సీమ కృష్ణ రాథోడ్ మాట్లాడుతూ, "చేతికి పరికరం అందిస్తే జీవితం మారుతుంది.. మనసుకు ధైర్యం ఇస్తే భవిష్యత్తు వెలుగుతుంది అనే భావనతో దివ్యాంగుల జీవితాల్లో ఆశలు నింపుతున్న డాక్టర్ బైరెడ్డి శబరి అక్కకు హృదయపూర్వక అభినందనలు" అని తెలిపారు.

# కుంకనూరు గ్రామంలో 10 కుటుంబాలు వైయస్సార్సీపి పార్టీలోకి చేరిక

## ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి

**చిప్పగిరి, జూన్, 14,( రిపబ్లిక్ న్యూస్)**
చిప్పగిరి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే శ్రీ బుసినే విరుపాక్షి క్యాంప్ ఆఫీస్ నందు దేవనకొండ మండలం కుంకనూరు గ్రామానికి చెందిన10 కుటుంబాలు ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి సమక్షంలో ఆదివారం లోక్ సత్తా పార్టీని వీడి వైయస్సార్సీపి పార్టీలోకి ఆదోని డివిజన్ ఇంచార్జి లోక్ సత్తా దేవనకొండ చాకలి శేఖర్ , చాకలి ఓబులేష్ , చిప్పగిరి రంగన్న , నాగరాజు , వీరేష్ , పెరవలయ్య , ప్రసాద్ , రమేష్ , భైరవకుంట చంద్రబాబు , దొరస్వామి , గుండు వీరాంజనేయులు ,కుంకనూరు శ్రీను ,తదితర కుటుంబాలు పార్టీలోకి చేరడం జరిగింది,పార్టీలో చేరిన ప్రతి నాయకుడికి, ప్రతి కుటుంబానికి హృదయ పూర్వక అభినందనలు తెలిపారు, అనంతరం ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీ బుసినే విరుపాక్షి కార్యకర్తలను ఉద్దేశించి



మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని,అబద్ధపు హామీలతో మోసపూరితమైన వాగ్దానాలతో ప్రజలకు వెన్నుపోటు పొడుస్తూ రెండేళ్ల క్రితం అధికారం లోకి వచ్చిన తెలుగుదేశం మరియు కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో రాక్షస పాలన మోసపూరితమైన అహంకార మైన పాలనకు రాష్ట్రవ్యాప్తంగా రైతులు మహిళలు విద్యార్థులు ఉద్యోగులు కార్మికులు ప్రజలందరిలో తీవ్రమైన వ్యతిరేకత ఉందని,రైతులు, మహిళలు, యువత,



విద్యార్థులు, ప్రతి కుటుంబాన్నీ మోసం చేశారు చెప్పిన మాటలకు చేసిన పనులకు ఏమాత్రం పొంతనే లేదనీ,ప్రజల జీవన ప్రమాణాలు పడి పోతున్నాయి అని పేదరికం బుసలు కొడుతోందని, ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అరాచక పాలనకు వ్యతిరేకంగా అందరూ కలిసి పోరాటం చేద్దామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదాకై ఉద్యమం

### రౌండ్ టేబుల్ సమావేశంలో సాకే హరి

**అనంతపురం సంక్షేమం, జూన్ 14,(రిపబ్లిక్ న్యూస్):**
దళితుల మత స్వాతంత్ర హక్కును హరిస్తున్న రాష్ట్రపతి ఉత్తర్వులను రద్దుచేసి ఎస్సీ హోదా కల్పించాలని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి డిమాండ్ చేశారు.ఆదివారం నగరంలోని ఎన్జీవో హోంలో దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా వర్తించదన్న సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ రాష్ట్రపతి 1950 ఉత్తర్వులను రద్దు చేయాలన్న అంశంపై దళిత,గిరిజన సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సాకే హరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వివిధ కుల ప్రజా సంఘాల నాయకులు రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు,కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం నగర అధ్యక్షుడు వెంకటేష్,జై భీమ్ రావ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు రామాంజనేయులు,మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సుఖమంచి శ్రీనివాసులు,బేడ బుడగ జంగాల రాష్ట్ర కార్యదర్శి శిరిశాల అంజి, ఎంహెచ్ పిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎల్ఐసి రామాంజనేయులు, బహుజన ప్రజారాజ్యం వ్యవస్థాపకులు ఎమ్మెస్ ఆదినారాయణ,మైనార్టీ సామాజిక నాయకులు సద్దాం భాష,క్రిస్టియన్ నాయకులు ప్రభాకర్,నాగేష్ వక్తలుగా



విచ్చేసి మాట్లాడారు.

**వివక్షతతో పాటు సామాజిక అభద్రతాభావానికి గురవుతున్నారు**

దళిత క్రైస్తవులను ఎస్సీల్లో చేర్చాలని డిమాండ్ ఈనాటిది కాదని 1948లోనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ క్రైస్తవులకు రిజర్వేషన్లు ఉండాలని రాజ్యాంగము ముందు చర్చకు పెట్టడం జరిగిందన్నారు. దళిత క్రైస్తవులను ఎస్సీలలో చేర్చాలని అంశంలో భాగంగా ఆయా ప్రభుత్వాలు 1955 లోనే ఎస్సీ హోదా కల్పించారన్నారు.దళిత క్రైస్తవులుగా మారినప్పటికీ అక్కడ కూడా వివక్షత అనుభవిస్తూ ఆర్థిక,రాజకీయ వెనుకబాటతనంతో పాటు సామాజిక అభద్రతాభావానికి గురవుతున్నారని స్వయాన బీసీ కమిషన్ నివేదికలో పేర్కొనడం విశేషం అన్నారు. మాల,మాదిగలకు చర్చిలు వేరు చేస్తూ క్రైస్తవ అధిపతులుగా రాజకీయ పలుకుబడితో అగ్రకులాల వారే కొనసాగడం కూడా దళిత క్రైస్తవులకు శాపంగా మారిందన్నారు.ఎటు వచ్చిన దళితులకే అన్యాయం జరుగుతోందన్నారు. పేదరికం,అసమానత,దోపిడీ పీడనలకు నిరంతరం గురవుతున్న దళితులకు అండగా నిలబడాల్సిన బాధ్యత ప్రభుత్వాలకి ఉందన్నారు. అందులో భాగంగా దళిత క్రైస్తవులకు ఆనిలేకుండా చూడాలని ఉద్యమాలు చేస్తామన్నారు.కార్యక్రమంలో నాయకులు శిరీషాల నాగేంద్ర, ఈశ్వరయ్య,శిరీషాల మల్కీ, ఆదామ్,ఎర్రిస్వామి,దిలీప్,బాబు,ఈరన్న,నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మా ఫేస్‌బుక్ పేజీని బ్లాక్ చేశారు

## కూటమి ప్రభుత్వంపై జగన్ ఆగ్రహం

**సోషల్ మీడియాలో కనిపించని వైసీపీ అధికారిక ఫేస్‌బుక్ పేజీ**
**చంద్రబాబు ప్రభుత్వంపై జగన్ తీవ్ర ఆరోపణలు**
**ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్నందుకే ఈ చర్యలన్న జగన్**
**పేజీని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్**
**న్యాయపరంగా పోరాడతామని స్పష్టీకరణ**

**జూన్14( రిపబ్లిక్ న్యూస్) :**
వైసీపీ అధినేత జగన్ ఏపీ కూటమి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తమ పార్టీ అధికారిక ఫేస్‌బుక్ పేజీని భారతదేశంలో కనిపించకుండా చేశారని, ఇది ప్రతిపక్షాల గొంతు నొక్కే చర్యేనని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే కక్షపూరితంగా ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.
ఈ ఏడాది ప్రారంభంలో తమ పార్టీ ఇన్‌స్టాగ్రామ్



ఖాతాను తొలగించారని, ఇప్పుడు ఫేస్‌బుక్ పేజీని లక్ష్యంగా చేసుకున్నారని జగన్ ఒక ప్రకటనలో తెలిపారు. "ఇది కేవలం వైసీపీపై జరిగిన దాడి కాదు. ప్రజాస్వామ్య విలువలు, భావప్రకటనా స్వేచ్ఛపై జరిగిన దాడి" అని ఆయన పేర్కొన్నారు. ఇలా ప్రతిపక్ష పార్టీ అధికారిక ఖాతాలను నిలిపివేయడం ప్రమాదకరమని, ఇది పూర్తిగా అప్రజాస్వామికమని అన్నారు.అమరావతి రాజధాని ఖర్చులు, డీఎస్సీ ప్రక్రియలో అవకతవకలు, టీటీడీ నెయ్యి టెండర్లు వంటి అంశాలపై ఆధారాలతో సహా అవినీతిని బయటపెడుతుండటంతోనే ప్రభుత్వం ఇలాంటి చర్యలకు దిగుతోందని జగన్ ఆరోపించారు. ప్రభుత్వ అప్రజాస్వామిక చర్యలపై న్యాయపరంగా, రాజ్యాంగబద్ధంగా పోరాడతామని ఆయన స్పష్టం చేశారు. బెదిరింపులు, సెన్సార్‌షిప్‌తో తమ గొంతును అణచివేయలేరని, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయడంలో వెనక్కి తగ్గేది లేదని తేల్చి చెప్పారు.
ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడేందుకు, తమ ఫేస్‌బుక్ పేజీని తక్షణమే పునరుద్ధరించాలని జగన్ డిమాండ్ చేశారు.

# టైక్వాండోలో పతకాలు సాధిస్తే ప్రత్యేక గుర్తింపు

## క్రీడలు, విద్యలో రాణిస్తే స్పోర్ట్స్ కోటా ద్వారా ఉన్నత అవకాశాలు హెచ్‌ఎం బి. ప్రసాద్

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 14)**
టైక్వాండో పోటీల్లో పతకాలు సాధించే క్రీడాకారులకు సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని టౌన్ మోడల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. ప్రసాద్ అన్నారు. జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టౌన్ మోడల్ పాఠశాలలో నిర్వహించిన అంతర్ పాఠశాలల టైక్వాండో పోటీలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రసాద్



మాట్లాడుతూ, విద్యతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరిస్తే ఉద్యోగాలు, ఉన్నత విద్యలో స్పోర్ట్స్ కోటా కింద అనేక అవకాశాలు లభిస్తాయని తెలిపారు. తమ పాఠశాల నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో పతకాలు సాధించిన పలువురు క్రీడాకారులు ఉన్నారని, ఇందుకు శిక్షకుడు సతీష్ చేసిన కృషి ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు.జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ, ప్రతి ఏడాది 25 క్రీడాంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ నెల 23న నిర్వహించే ఒలింపిక్ రన్ ముగింపు కార్యక్రమంలో వివిధ క్రీడా పోటీల విజేతలకు పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఒలింపిక్ రన్ నిర్వహణ కమిటీ ప్రతినిధులు నాగరత్నమయ్య, సునీల్ కుమార్, డాక్టర్ రుద్రారెడ్డి, సీనియర్ శిక్షకులు బి. వెంకటేశ్వర్లు, సతీష్ కుమార్, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

# దేవనకొండలో రేపటి నుంచి ప్రత్యేక ఓటర్ల ధృవీకరణ ప్రారంభం: తహాశీల్దార్ రామేశ్వర్ రెడ్డి

**దేవనకొండ, జూన్ 14( ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):-**
దేవనకొండ మండలంలో రేపటి నుంచి ప్రత్యేక ఓటర్ల ధృవీకరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిషన్ ) కార్యక్రమం ప్రారంభం కానుందని తహాశీల్దార్ రామేశ్వర్ రెడ్డి తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా విస్తృతంగా నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని ప్రతి బూత్



పరిధిలో బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తారని తెలిపారు. ఈ ప్రక్రియలో బూత్ లెవల్ ఏజెంట్లు కూడా భాగస్వామ్యం కానున్నారని చెప్పారు.
ఓటర్ల జాబితాలో నమోదైన ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, వారు ప్రస్తుతం అదే చిరునామాలో నివసిస్తున్నారా లేదా అనే అంశాలను ధృవీకరిస్తారని పేర్కొన్నారు. అలాగే మరణించినవారు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారినవారు, ద్వంద్వ నమోదులు ఉన్నవారిని గుర్తించి సంబంధిత నివేదికలు సిద్ధం చేయనున్నట్లు వివరించారు.అదేవిధంగా కొత్తగా ఓటరు అర్హత పొందిన యువత వివరాలను నమోదు చేసి ఓటర్ల జాబితాలో చేర్చే చర్యలు చేపడతామని తెలిపారు. ఓటర్ల జాబితాను పూర్తిగా పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అన్నారు.ఈ ప్రత్యేక ధృవీకరణ కార్యక్రమం జూన్ 15 నుంచి జూలై 14 వరకు కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు బీఎల్ఓలకు పూర్తి సహకారం అందించి సరైన సమాచారాన్ని ఇవ్వాలని కోరారు.అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేరు ఓటర్ల జాబితాలో ఉందో లేదో పరిశీలించుకోవాలని సూచించిన తహాశీల్దార్ రామేశ్వర్ రెడ్డి, ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ద

# దేవనకొండలో వైసీపీకి పెరుగుతున్న ఆదరణ

## 20 కుటుంబాలు వైసీపీలో చేరిక జడ్పీటీసీ కిట్టు ఆధ్వర్యంలో ఘన స్వాగతం

**దేవనకొండ, జూన్ 14( ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**
దేవనకొండ మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు మద్దతు పెరుగుతున్నట్లు మరోసారి స్పష్టమైంది. మండలంలోని బీసీ కాలనీకి చెందిన వీరేష్‌తో పాటు సుమారు 20 కుటుంబాలు ఆదివారం వైసీపీలో చేరాయి.జడ్పీటీసీ సభ్యుడు కిట్టు ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరిక కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. పార్టీలో చేరిన కుటుంబాలకు నాయకులు వైసీపీ కండువాలు కప్పి



ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కొత్తగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వై . స్ . జగన్ మోహన్ రెడ్డి నాయకత్వం, ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై నమ్మకంతోనే వైసీపీలో చేరినట్లు తెలిపారు.ప్రజల సమస్యల పరిష్కారానికి వైసీపీ కట్టుబడి పనిచేస్తోందని వారు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పార్టీకి ప్రజల ఆదరణ మరింత పెరుగుతోందని అభిప్రాయపడ్డారు.జడ్పీటీసీ కిట్టు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయిలో పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.వైసీపీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే ప్రజలను ఆకర్షిస్తున్నాయని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో మరింత మంది పార్టీలో చేరనున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు.చేరిక కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కొత్త సభ్యుల చేరికతో మండలంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని నాయకులు పేర్కొన్నారు.

# కళ్లెవంక వద్ద ప్రయాణికులకు అప్రమత్తం

## చిప్పగిరి ఎస్సై సి వెంకట నరసింహులు





**చిప్పగిరి, జూన్, 14,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి మండల పరిధిలోని ప్రజలకు మరియు వాహనదారులకు ముఖ్య గమనిక. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా, గుంతకల్ – ఆలూరు ప్రధాన రహదారి (స్టేట్ హైవే 27) లోని రామదుర్గం గ్రామం సమీపంలో ఉన్న 'కళ్ళే వంక' (వాగు) ప్రస్తుతం ప్రమాదకర స్థాయిని మించి అత్యంత ఉధృతంగా ప్రవహిస్తోంది.ఈ నేపథ్యంలో చిప్పగిరి పోలీస్ యంత్రాంగం తక్షణమే స్పందించి, ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోంది. ప్రయాణికుల భద్రతే మా ప్రథమ ప్రాధాన్యత. వరద ఉధృతి తగ్గి, రోడ్డు ప్రయాణానికి అనుకూలంగా మారే వరకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, పోలీసు శాఖకు సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము అని ఎస్ఐ సి. వెంకట నరసింహులు తెలిపారు.

# చిప్పగిరి జనసేన కన్వీనర్ కే. చిరంజీవి కి పుట్టినరోజు శుభాకాంక్షలు





**చిప్పగిరి, జూన్, 14,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి మండలం జనసేన మండల కన్వీనర్ కే. చిరంజీవి కి ప్రముఖులు, స్నేహితులు, బంధువులు, అభిమానులు, ఆదివారం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు, శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం




**అనంతపురం/ పెద్దవడుగూరు జూన్ 14 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం మండల కేంద్రం పెద్దవడుగూరులోని చౌడేశ్వరి దేవి ఆలయం వద్ద సుమంత్ ఎన్విరాన్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.
ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని, రక్తదానం గురించి ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని సూచించారు. రక్తదానం చేయడం వల్ల ఇతరుల ప్రాణాలను కాపాడటమే కాకుండా, దాత ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుందని తెలిపారు. ఏడాదికి కనీసం ఒకసారి రక్తదానం చేయడం శరీరానికి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.అనంతరం సుమంత్ ఎన్విరాన్మెంట్ సొసైటీ అధ్యక్షుడు ఎక్కలూరు రామాంజనేయులు మాట్లాడుతూ ప్రజలందరూ రక్తదాన శిబిరాల్లో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని కోరారు. అవసరమైనప్పుడు రక్తం తీసుకోవడమే కాకుండా, అవసరంలో ఉన్న వారికి అందించేందుకు కూడా ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ శిబిరంలో 20 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో అశోక్, బాలకృష్ణ, రమణ, సూరి, రంగనాథ్, ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ సమావేశం




**కర్నూలు ప్రతినిధి, జూన్ 14(రిపబ్లిక్ న్యూస్)**
ఆదివారం రోజునఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ సమావేశం కలెక్టర్ కార్యాలయంలోని మసీదు లో నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూమైనారిటీ ఎంప్లాయిస్ కు సమస్యలు ఉన్నాయని తెలిపారు. మైనారిటీలకు ఉద్యోగాల్లో రావాల్సిన 4 శాతం రిజర్వేషన్లు రావడం లేదన్నారు. మైనారీల పైన మాత్రమే పని ఒత్తిడి ఎక్కువగా ఉందని దీనితో పాటు మైనారీలను వివక్షకు గురిచేస్తున్నారన్నారు. సార్ కార్యక్రమంలో ఎక్కువగా మైనారిటీ ఓటర్లను ఇతర రాష్ట్రాల్లో తొలగించారని ఆవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరగకుండా చూస్తామన్నారు. సార్ పై మైనారిటీలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు.ఈకార్యక్రమంలో రోషన్ ఆలీ, మహాబూబ్ బాష, మౌలాలీ, నూర్ అహ్మద్ పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరానికి రాష్ట్రస్థాయి గుర్తింపు

## మాజీ మంత్రి సాకే శైలజానాథ్‌కు రెడ్‌క్రాస్ అవార్డు



**అనంతపురం/నార్పల, జూన్ 14 (రిపబ్లిక్ న్యూస్):** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా నార్పలలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి రాష్ట్రస్థాయి గుర్తింపు లభించగా, ఆ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన మాజీ మంత్రి, శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైలజానాథ్‌కు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ప్రత్యేక అవార్డు అందజేసింది.గత ఏడాది డిసెంబర్ 21న నార్పల మండల కేంద్రంలో నిర్వహించిన ఈ మెగా రక్తదాన శిబిరంలో ఒకే రోజులో 760 యూనిట్ల రక్తం సేకరించడం విశేషం. ఈ రక్తం అత్యవసర పరిస్థితుల్లో అనేక మంది ప్రాణాలను కాపాడేందుకు ఉపయోగపడుతోందని రెడ్‌క్రాస్ ప్రతినిధులు ప్రశంసించారు.ఆదివారం ఏలూరులో జరిగిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో శైలజానాథ్‌ను ఘనంగా సన్మానించి అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానం. వైఎస్ జగన్ సేవా స్ఫూర్తితో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్రస్థాయి గుర్తింపు రావడం శింగనమల నియోజకవర్గ ప్రజలందరికీ గర్వకారణం అని పేర్కొన్నారు.శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన రక్తదాతలు, యువత, పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేసిన ఆయన, భవిష్యత్తులోనూ ప్రజల సంక్షేమం కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు.కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు నారాయణమూర్తి, శివకుమార్ నాయక్, వేలూరు చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# లోవోల్టేజ్ సమస్యలకు శాశ్వత పరిష్కారం

**రూ.9.6 లక్షలతో అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం**

**ప్రతి వార్డులో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం**

**మంత్రి సత్యకుమార్ యాదవ్**



**శ్రీ సత్య సాయి ప్రతినిధి, జూన్ 14,(రిపబ్లిక్ న్యూస్):**
శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని గిర్రాజు కాలనీలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి రూ. 9.6 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన అదనపు 100 కేవీఏ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదివారం ప్రారంభించారు.

**మెరుగైన వోల్టేజ్‌తో విద్యుత్ సరఫరా అందుతుంది**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమన్నారు.గిర్రాజు కాలనీలో ఒకే ట్రాన్స్‌ఫార్మర్ ఉండటంతో లోవోల్టేజ్, విద్యుత్ అంతరాయాల సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా నేరుగా లబ్ధి చేకూరనుండగా,మెరుగైన వోల్టేజ్‌తో విద్యుత్ సరఫరా అందుతుందని వివరించారు.
అందులో భాగంగా 11 కేవీ లైన్‌కు ఒక పోల్, ఎల్‌టీ లైన్‌కు మూడు పోల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ధర్మవరం పట్టణంలోని ప్రతి వార్డులో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధి చేపడుతున్నామని పేర్కొన్నారు.ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభానికి ముందు గిర్రాజు కాలనీలోని శ్రీ అన్నపూర్ణేశ్వరి దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేసు, పట్టణ అధ్యక్షులు చంద్ర, పట్టణ ఉపాధ్యక్షులు చెన్న ఆదినారాయణ, అంబటి సతీశ్, రాజా రెడ్డి, తాతిరెడ్డి సాయి, పాపన్న, కుంచేపు నారప్ప, రంగం శ్రీనివాసులు, రఘు, పోతుకుంట రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ యువతకు నైపుణ్యాభివృద్ధే లక్ష్యం

## ఘనంగా “ తాలీమ్-ఎ-హునర్ “ కార్యక్రమం -విద్య, నైపుణ్యాలే సమాజాభివృద్ధికి మూలం : షకీల్ షఫీ






**విజయవాడ ప్రతినిధి, జూన్ 14,(రిపబ్లిక్ న్యూస్):**
మైనారిటీ యువత విద్య, ఉపాధి అవకాశాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించిన “తాలీమ్-ఎ-హునర్“ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన లభించింది. వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ పిలుపు మేరకు ఆదివారం విజయవాడలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎమ్.డి. ఫరూక్, ప్రభుత్వ సలహాదారు ఎం.ఎ. షరీఫ్, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (నాని), ఎమ్మెల్యేలు నసీర్, గద్దె రామ్మోహన్‌రావు తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు పట్టాలు అందజేశారు. శిక్షణ పొందిన యువతలో కనిపించిన ఆత్మవిశ్వాసం, ఉపాధిపై ఆశలు కార్యక్రమ విజయానికి నిదర్శనంగా నిలిచాయి. మైనారిటీ యువతకు విద్యతో పాటు సాంకేతిక నైపుణ్యాలు అందించడం ద్వారా ఉపాధి అవకాశాలను పెంపొం దించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

**సమాజ శ్రేయస్సే ముతవల్లీల ప్రధాన లక్ష్యం**

ఈ సందర్భంగా రాష్ట్ర ముతవల్లీల సంఘం అధ్యక్షుడు అల్ హజ్ కె.ఎం. షకీల్ షఫీ మాట్లాడుతూ, మైనారిటీ సమాజ అభివృద్ధికి విద్య, నైపుణ్యాభివృద్ధి కీలకమని అన్నారు. వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ నేతృత్వంలో ప్రారంభమైన ఈ కార్యక్రమం ముస్లిం యువత భవిష్యత్తుకు కొత్త అవకాశాలు కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణతో పాటు వాటి ద్వారా విద్య, సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు



ముతవల్లీలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.
కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు సభ్యులు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ముతవల్లీలు, మేనేజింగ్ కమిటీ సభ్యులు, మతపెద్దలు, ముస్లిం సోదరులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు





## బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**శ్రీ సత్యసాయి/పెనుకొండ్ 14,(రిపబ్లిక్ న్యూస్):**
విద్యతోనే అన్ని రంగాల్లోనూ ఉన్నత స్థాయికి చేరుకోవడంతో పాటు సామాజిక, ఆర్థిక, రాజకీయ గుర్తింపు సాధించవచ్చని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత అన్నారు. పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఎస్ఆర్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివి పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ మార్కులు సాధించిన కురుబ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేశారు.

**ప్రభుత్వ విద్యా వ్యవస్థ మరింత బలోపేతమైంది**

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద విద్యార్థులను ప్రోత్సహించడం తన తండ్రి, మాజీ మంత్రి ఎస్. రామచంద్రారెడ్డి ఆశయమని తెలిపారు. ఆయన పేరుతో ఏర్పాటు చేసిన ఎస్ఆర్ఆర్ ట్రస్ట్ ద్వారా ప్రతి ఏడాది ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులకు మార్కులతో పాటు నైతిక విలువలు కూడా అవసరమని, విద్య ద్వారానే పేదరికాన్ని అధిగమించి ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని పేర్కొన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ విద్యా వ్యవస్థ మరింత బలోపేతమైందని మంత్రి తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, గురుకులాల్లో నాణ్యమైన బోధన అందిస్తున్నామని, మధ్యాహ్న భోజనంలో పౌష్టికాహారం, హాస్టళ్లలో మెరుగైన సౌకర్యాలు, క్రీడలకు ప్రోత్సాహం కల్పిస్తున్నామని చెప్పారు. “తల్లికి వందనం“ పథకం ద్వారా విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు.

**విద్యార్థులకు రూ.36 లక్షల నగదు పురస్కారాలు**

ఎస్ఆర్ఆర్ ట్రస్ట్ ద్వారా రాయలసీమ ప్రాంతానికి చెందిన 84 మంది కురుబ, కురుమ, కురవ విద్యార్థులకు మొత్తం రూ. 36 లక్షల నగదు పురస్కారాలు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదో తరగతిలో 580 మార్కులు సాధించిన 26 మంది విద్యార్థులకు రూ. 25 వేల చొప్పున, ఇంటర్మీడియట్‌లో 950 మార్కులు సాధించిన 59 మంది విద్యార్థులకు రూ. 50 వేల చొప్పున ప్రోత్సాహకాలు అందించారు.



ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు కూడా అందజేస్తున్నట్లు వెల్లడించారు. విద్యాదానం అన్నిదానాలకంటే గొప్పదనే భావనతో తన తండ్రి పేరుతో ఈ కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని చెప్పారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కురబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, రాష్ట్ర కురబ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రామకృష్ణ, విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



## తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఐడీ కార్డుల పంపిణీ

### జర్నలిస్టులకు హెల్త్ కార్డులు -విజయవంతంగా ముగిసిన సమావేశం




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 14( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**

సంగారెడ్డిలో నిర్వహించిన తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( టీ వై జె ఎఫ్ ) ఆత్మీయ సమ్మేళనం మరియు ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తనుగుల జితేందర్ ముఖ్య అతిథిగా హాజరై జర్నలిస్టులకు ఐడీ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షుడు కూన వేణుగోపాల్, తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు నేటివ్ ఇండియా చైర్మన్ బీరయ్య యాదవ్, అందోల్ జోగిపేట్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు) పాల్గొని జర్నలిస్టులను అభినందించారు. జర్నలిస్టులు సమాజానికి అద్దం పట్టే వారని, వారి సేవలు ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎంతో కీలకమని వారు పేర్కొన్నారు.తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం మరింత కృషి చేయనున్నట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన జర్నలిస్టులు, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. పాల్గొన్న అతిథులను సంఘం నాయకులు శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సమ్మేళనం



టీ వై జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తనుగుల జితేందర్
ప్రజా రిపబ్లిక్ రిపోర్టర్ యం బుచ్చయ్య

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 14( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**

సంగారెడ్డిలో జరిగిన తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సమ్మేళన సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టీ వై జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తనుగుల జితేందర్ ను కలిసిన ప్రజా రిపబ్లిక్ రిపోర్టర్ యం బుచ్చయ్య

## ఈడిగపల్లిలో ఘనంగా గంగమ్మ జాతర.

### ప్రత్యేక పూజలో ఎంఎల్ఏ.





**రైల్వే కోడూరు జూన్ 14 రిపబ్లిక్ న్యూస్.**చిట్వేల్ మండలం మాలే మార్పురం పంచాయతీ ఈడిగపల్లి గ్రామస్తుల ఆహ్వానం మేరకు శ్రీ గంగమ్మ తల్లి జాతర మహోత్సవం కార్యక్రమంలో రైల్వే కోడూరు జనసేన పార్టీ శాసనసభ్యులు ఆరవ శ్రీధర్,కూడా చైర్మన్ రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుముక్కా రూపానంద రెడ్డి సతీమణిముక్కా వరలక్ష్మి ఆయన కుమారుడు తెలుగుదేశం పార్టీ యువ నేత ముక్కా సాయి వికాస్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, గ్రామస్తులు వారికి సాదరంగా ఆహ్వానం పలికి శాలువా కప్పి ఘనంగా సత్కరించడం జరిగినది, గంగమ్మ గుడి పూజారులు వేదమంత్రాలు చదివి పూజలు చేసి వారికి తీర్థ ప్రసాదము ఇవ్వడం జరిగినది,ఈ కార్యక్రములో ఎన్డీఏ కూటమి నాయుకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంగమ్మ సేవలో కర్ణాటక అడిషనల్ డీజీపీ చంద్రశేఖర్



**చౌడేపల్లి ప్రతినిధి జూన్ 14 రిపబ్లిక్ న్యూస్**

శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మను కర్ణాటక అడిషనల్ డీజీపీ చంద్రశేఖర్ దర్శించుకున్నారు. ఆయనతోపాటు ఆయన సతీమణికి ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు అనంతరం అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు. మండపంలో వేద ఆశీర్వాదం అమ్మవారి మెమొంటో పవిత్ర తీర్థ ప్రసాదాలు అందించి సత్కరించారు. కాగా అమ్మవారి జీవిత చరిత్రను ఆయన అర్చకులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక పోలీసు సిబ్బంది, ఆలయ అధికార ,అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీ కి చౌడేపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎంపిక

**చౌడేపల్లి జూన్ 14 రిపబ్లిక్ న్యూస్**



ట్రిపుల్ ఐటీ కి చౌడేపల్లి ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థిని ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయుడు ఉమా శంకర్ రెడ్డి తెలిపారు. స్థానిక పాఠశాలలో ఆయన మాట్లాడుతూ చౌడేపల్లి కి చెందిన నందిని బాయి ఇటీవల జరిగిన పది పరీక్షలలో 575 మార్కులు సాధించి టాపర్ గా నిలిచింది. ఈ క్రమంలో ఒంగోలు ట్రిపుల్ ఐటీ కి విద్యార్థిని ఎంపికైనట్లు ఆయన వివరించారు .ట్రిపుల్ ఐటీ కి ఎంపికైన నందినిబాయ్ ని ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.

## హెల్త్ సెంటర్ ప్రారంభించిన రూపానంద రెడ్డి.











**రైల్వే కోడూరు జూన్ 14 రిపబ్లిక్ న్యూస్.**

ఒబులవారిపల్లి మండలం చెన్నరాజుపాడు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన హెల్త్ సెంటర్‌ను ఆదివారం కూడా చైర్మన్ రైల్వే కోడూరు తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు
ముక్కా రూపానంద రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు, చెన్నరాజు పాడు హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగినది. రూపానంద రెడ్డి ముఖ్యఅతిథిగా కార్యక్రమంలో పాల్గొన్నారు,
ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో హెల్త్ సెంటర్ ప్రారంభించడం వల్ల స్థానిక ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు ప్రజలకు అందుబాటులో ఉండటం ఎంతో అవసరమన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఇలాంటి వైద్య కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. చేన్నరాజుపాడు మరియు పరిసర గ్రామాల ప్రజలకు ఈ హెల్త్ సెంటర్ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందనున్నాయని సంతోషం వ్యక్తం చేశారు.
ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాలను మరింత బలోపేతం చేసేందుకు కృషి జరుగుతోందన్నారు. స్థానిక ప్రజలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. డాక్టర్ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎం ఎల్ హెచ్ పి, ల్యాబ్ టెక్నీషియన్ నర్స్ సిబ్బంది అందుబాటులో ఉంటారని ప్రజలు సీజనల్ వ్యాధులు, ప్రథమ చికిత్సలు బీపీ షుగర్ జలుబు దగ్గు జ్వరాల వంటి వ్యాధులకు పరీక్షలు చేయించుకుని మందులు వాడి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు ప్రమాదకర వ్యాధులు ఉంటే వైద్య పరీక్షల అనంతరం ఉన్నత ఆరోగ్య కేంద్రాలకు పంపించడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎన్ డి ఏ నాయకులు, కార్యకర్తలు గ్రామ పెద్దలు, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

**బాలిరెడ్డి పల్లెలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం ప్రారంభం.**

ఓబులవారిపల్లి మండలం వై కోట పంచాయతీ బాలిరెడ్డిపల్లి గ్రామంలో నూతన గ్రామ సచివాలయ భవనాన్ని, రైతు భరోసా సేవా కేంద్రాన్ని,కూడా చైర్మన్ రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రూపానంద రెడ్డి ఆదివారం ప్రారంభించారు, సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయం రైతు సేవ కేంద్రం ఒకే చోట ఉండటం వలన ప్రభుత్వ సేవలు గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండేందుకు దోహదపడతాయని ఈ క్రమంలో ప్రజలు అవసరమైన సేవలను ఈ కేంద్రాల ద్వారా అందుపుచ్చుకొని అభివృద్ధిలో ముందుకు సాగాలని ఆయన సూచించారు ప్రభుత్వ పథకాలు రైతులకు అవసరమైన సూచనలు సహాయాలు ఈ కేంద్రాల ద్వారా అందుబాటులో ఉంటాయని ఆయన అన్నారు రైతు సంక్షేమం గ్రామీణ ప్రాంత అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రజలు ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఇ బాల నరసింహులు,గాదెల మాజి ఎం పి టి సి ఫణింద్ర, తెలుగుదేశం పార్టీ నాయకులు పల్ల నారాయణ వెంకటేష్ ఆచారి, బాలిరెడ్డిపల్లి డీలర్ రెడ్డి,కూటమి నాయకులు కార్యకర్తలు స్థానిక కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఉద్యమ స్ఫూర్తితో బీసీ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలి

### -మాజీ ఐఏఎస్ చిరంజీవులు



**ముషీరాబాద్,** :తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో బీసీ ఉద్యమాని ముందుకు తీసుకెళ్లాలని బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు,మాజీ ఐఏఎస్ టి.చిరంజీవులు అన్నారు.బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం విస్తృత స్థాయి రాష్ట్ర సమావేశం హైదరాబాద్ ఎస్‌వీకేలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ప్రతినిధులు పెద్ద సంఖ్యలో ఈ సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు చిరంజీవులు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమం స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, వనరులపై నియంత్రణ,బడ్జెట్ లో వాటా, రాజకీయ అధికారం సాధించడమే లక్ష్యంగా “హిస్సా-ఇజ్జత్-హుకూమత్” అనే నినాదంతో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. గత ఎనిమిది దశాబ్దాలుగా బీసీ సమాజం ఎదుర్కొంటున్న సామాజిక, రాజకీయ,ఆర్థిక, సాంస్కృతిక అన్యాయాలను ఆయన వివరించారు. బీసీలు సంఘటిత శక్తిగా ఎదిగి రాజ్యాధికారాన్ని సాధించాల్సిన అవసరం ఉందని, రాజ్యాధికారం లేకుండా ఏ సమాజమైనా తన అస్తిత్వాన్ని, అభివృద్ధిని కాపాడుకోలేదని ఉద్ఘాటించారు.ఈ సమావేశానికి కాకతీయ విశ్వవిద్యాలయం మాజీ ప్రొఫెసర్ బెనర్జీ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ విజయ్ బాబు,ప్రొఫెసర్ సాయిలు,ప్రొఫెసర్ శ్రీనివాసులు, ప్రొఫెసర్ ప్రసాద్ గౌడ్,ప్రొఫెసర్ వీరస్వామి తదితరులు పాల్గొని బీసీ ఉద్యమ దిశ,దశ, భవిష్యత్ కార్యాచరణపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.ఈ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు సంబంధించిన కమిటీల సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. అలాగే బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం రాష్ట్ర కన్వీనర్లుగా చెన్న శ్రీకాంత్,డాక్టర్ అవ్వారు వేణు, ఎర్రమాద వెంకన్న, లింగేష్ యాదవ్‌లకు నియామక పత్రాలు ప్రదానం చేశారు. అదేవిధంగా ప్రొఫెసర్ బెనర్జీ ని రాష్ట్ర వైస్ చైర్మన్ గా ప్రొఫెసర్ విజయ్ బాబును పొలిటికల్ అడ్వైజర్ గా వీరికి నియామక పత్రాలు అందజేశారు.

## ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమీక్ష సమావేశం



**షాద్ నగర్,జూన్14( రిపబ్లిక్ న్యూస్) :**

మాజీ మంత్రి లక్ష్మారెడ్డి నివాసంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నేతలతో సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.ఈ సమావేశంలో మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,సి.లక్ష్మా రెడ్డి, వి.శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీలు చల్లా వెంకట్రామ్ రెడ్డి,నవీన్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే విజేయుడు,మాజీ ఎంపీలు మన్నె శ్రీనివాస్ రెడ్డి, రావుల చంద్రశేఖర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్ రెడ్డి,పట్నం నరేందర్ రెడ్డి,బీరం హర్షవర్ధన్ రెడ్డి, అంజయ్య యాదవ్,జైపాల్ యాదవ్, చిట్టెం రామ్మోహన్ రెడ్డి,ఆల వెంకటేశ్వర్ రెడ్డిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్టీ నేతలు నియోజకవర్గాల వారీగా క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను,
ప్రజల అభిప్రాయాలను,ఫీడ్‌బ్యాక్‌ను కేటీఆర్‌కు అందించారు.క్షేత్రస్థాయిలో పార్టీకి ప్రజల్లో భారీగా ఆదరణ పెరిగిందని, కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రతి ఒక్కరూ గుర్తించారని,కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు చేస్తున్న మోసం పట్ల తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు.
రానున్న ఎన్నికల్లో జిల్లాలో భారత రాష్ట్ర సమితి క్లీన్ స్వీప్ చేయడం ఖాయమని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు.ప్రజల్లో ఉన్న సానుకూలతను పార్టీకి అనుకూలంగా మలుచుకోవాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా కార్యక్రమాలు చేపట్టాలని నేతలను కేటీఆర్ ఆదేశించారు.

# ఫిఫా వరల్డ్ కప్ 2-0తో టర్కీని
# చిత్తు చేసిన ఆస్ట్రేలియా



ఫిఫా వరల్డ్ కప్ 2026 టోర్నమెంట్‌లో ఆస్ట్రేలియా జట్టు శుభారంభం చేసింది. కెనడాలోని వాంకోవర్ వేదికగా జరిగిన గ్రూప్-డి ఓపెనింగ్ మ్యాచ్‌లో టర్కీపై 2-0 తేడాతో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించింది. దాదాపు 24 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ప్రపంచకప్ బరిలోకి దిగిన టర్కీ జట్టుకు ఆస్ట్రేలియా యువ ఆటగాళ్లు గట్టి షాక్ ఇచ్చారు. మ్యాచ్ ప్రారంభమైన 27వ నిమిషంలోనే ఆస్ట్రేలియా యువ ఫార్వర్డ్ ఆటగాడు నెస్టోరీ ఇరాన్‌కుందా అద్భుతమైన కౌంటర్ ఎటాకింగ్ గోల్‌తో జట్టుకు 1-0 ఆధిక్యాన్ని అందించాడు. ఈ అద్భుత గోల్‌తో ప్రపంచకప్ చరిత్రలో ఆస్ట్రేలియా తరఫున గోల్ చేసిన అతి పిన్న వయస్కుడిగా ఇరాన్‌కుందా సరికొత్త రికార్డు సృష్టించాడు. ఆ తర్వాత టర్కీ ఆటగాళ్లు మ్యాచ్‌ను డ్రా చేయడానికి తీవ్రంగా శ్రమించినప్పటికీ ఆస్ట్రేలియా డిఫెన్స్ దాన్ని తిప్పికొట్టింది. ముఖ్యంగా 75వ నిమిషంలో మిడ్‌ఫీల్డర్ కానర్ మెట్‌కాఫ్ బాక్స్ వెలుపల నుండి ఒక అద్భుతమైన లో-షాట్‌తో రెండో గోల్ కొట్టి ఆస్ట్రేలియా విజయాన్ని పూర్తిగా ఖాయం చేశాడు. ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 22 ఏళ్ల యువ గోల్‌కీపర్ పాట్రిక్ బీచ్ అసాధారణ ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్నాడు. టర్కీ జట్టు చేసిన పలు ప్రమాదకరమైన గోల్ ప్రయత్నాలను సమర్థవంతంగా అడ్డుకుని క్లీన్ షీట్ సాధించడంలో అతడు కీలక పాత్ర పోషించాడు. ఈ ఘన విజయంతో ఆస్ట్రేలియా జట్టు గ్రూప్-డి లో 3 పాయింట్లతో టోర్నీని ఉత్సాహంగా ప్రారంభించింది.

ప్రస్తుతం ఈ గ్రూప్‌లో పరాగ్వేపై 4-1తో గెలిచిన అమెరికా జట్టు అగ్రస్థానంలో ఉండగా, ఆస్ట్రేలియా రెండో స్థానంలో కొనసాగుతోంది.

## బాస్కెట్‌బాల్ చరిత్రలో సరికొత్త రికార్డు 53 ఏళ్ల తర్వాత
## ఎన్‌బీఏ ట్రోఫీని ముద్దాడిన న్యూయార్క్ నిక్స్



బాస్కెట్‌బాల్ చరిత్రలో న్యూయార్క్ నిక్స్ జట్టు సరికొత్త రికార్డు సృష్టించింది. ఏకంగా 53 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ ఎన్‌బీఏ కొత్త ఛాంపియన్‌గా అవతరించింది. హోరాహోరీగా సాగిన ఎన్‌బీఏ ఫైనల్స్ పోరులో న్యూయార్క్ నిక్స్ జట్టు 4--1 తేడాతో సాన్ ఆంటోనియో జట్టును మట్టికరిపించి ఘనవిజయం సాధించింది. ఈ అద్భుత విజయంతో న్యూయార్క్ నిక్స్ ఫ్రాంచైజీ చరిత్రలోనే మూడోసారి ఛాంపియన్‌షిప్ ట్రోఫీని కైవసం చేసుకుంది. చివరిసారిగా 1973లో ఈ టైటిల్ గెలిచిన నిక్స్ జట్టు, మళ్లీ ఇన్నాళ్లకు కప్‌ను ముద్దాడటంతో ఆ జట్టు ఆటగాళ్లు, అభిమానులు మైదానంలో సంబరాల్లో మునిగిపోయారు. పటిష్టమైన సాన్ ఆంటోనియో జట్టుపై మొదటి నుంచీ పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన న్యూయార్క్ నిక్స్, ఫైనల్ సిరీస్‌లో తిరుగులేని ఆటతీరుతో ఈ చారిత్రాత్మక విజయాన్ని తన సొంతం చేసుకుంది.

# 36 ఏళ్ల నిరీక్షణకు తెర హైతీపై
# స్కాట్లాండ్ ఘనవిజయం




ఫిఫా ప్రపంచకప్ 2026 గ్రూప్-సి మొదటి మ్యాచ్‌లో స్కాట్లాండ్ జట్టు 1--0 గోల్స్ తేడాతో హైతీపై ఘనవిజయం సాధించింది. అమెరికాలోని బోస్టన్ స్టేడియంలో జరిగిన ఈ ఉత్కంఠభరిత పోరులో స్కాట్లాండ్ ఆటగాళ్లు మొదటి నుంచే మంచి ప్రతిభ కనబరిచారు. మ్యాచ్ 27వ నిమిషంలో స్కాట్లాండ్ స్టార్ ప్లేయర్ జాన్ మెక్‌గిన్ కొట్టిన షాట్, హైతీ డిఫెండర్‌ను తాకుతూ డిఫ్లెక్ట్ అయి గోల్‌గా మారింది. ఈ ఒక్క గోల్‌తో లభించిన ఆధిక్యాన్ని స్కాట్లాండ్ చివరి వరకు కాపాడుకుని విజేతగా నిలిచింది. ఈ గెలుపు స్కాట్లాండ్ జట్టుకు ఎంతో ప్రత్యేకం. ఎందుకంటే, 1990 ఇటలీ ప్రపంచకప్ తర్వాత వారు మెగా టోర్నీలో సాధించిన మొదటి విజయం ఇదే. అలాగే, 1998 తర్వాత స్కాట్లాండ్ ఆడుతున్న తొలి ప్రపంచకప్ మ్యాచ్ కూడా ఇదే కావడం విశేషం. మరోవైపు, సుమారు 50 ఏళ్ల (1974) తర్వాత వరల్డ్ కప్‌లోకి అడుగుపెట్టిన హైతీ జట్టు కూడా ద్వితీయార్థంలో గట్టి పోటీ ఇచ్చింది. ముఖ్యంగా హైతీ ఫార్వర్డ్ ప్లేయర్ ఫ్రాంట్జ్‌డీ పియరోట్‌కు లభించిన గోల్ అవకాశాన్ని చేజార్చుకోవడంతో ఆ జట్టుకు ఓటమి తప్పలేదు. ఈ విజయంతో లభించిన 3 పాయింట్లతో గ్రూప్-సి పట్టికలో స్కాట్లాండ్ అగ్రస్థానానికి చేరుకుంది. ఇదే గ్రూప్‌లో బ్రెజిల్, మొరాకో వంటి బలమైన జట్లు కూడా ఉన్నాయి.

## ఫిఫా వరల్డ్ కప్ 2026 హోరాహోరీగా సాగిన పోరు
## మొరాకోతో మ్యాచ్‌ను డ్రా చేసుకున్న బ్రెజిల్




ఫిఫా వరల్డ్ కప్ 2026 గ్రూప్-సి ఓపెనింగ్ మ్యాచ్‌లో బ్రెజిల్, మొరాకో జట్ల మధ్య జరిగిన పోరు 1-1 తో డ్రాగా ముగిసింది. న్యూజెర్సీలోని స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో ఇరు జట్లు గట్టి పోటీని ఇచ్చాయి. మ్యాచ్ ప్రారంభమైన 20వ నిమిషంలో మొరాకో ఆటగాడు ఇస్మాయిల్ సైబారి ఒక అద్భుతమైన గోల్ చేసి తన జట్టుకు 1-0 ఆధిక్యాన్ని అందించాడు. ఆ తర్వాత బ్రెజిల్ జట్టు పుంజుకుని ఎదురుదాడికి దిగింది. మ్యాచ్ 31వ నిమిషంలో బ్రెజిల్ స్టార్ ప్లేయర్ వినిసియస్ జూనియర్ సూపర్ గోల్ చేయడంతో స్కోరు 1-1 తో సమమైంది. వినిసియస్ జూనియర్‌కు బ్రెజిల్ తరఫున ఇది 50వ మ్యాచ్ కాగా, అందులో ఆయన 10వ అంతర్జాతీయ గోల్‌ను నమోదు చేయడం విశేషం. తొలి అర్ధభాగంలో మొరాకో జట్టు మంచి ప్రతిభ కనబరిచినప్పటికీ, రెండో అర్ధభాగంలో ఇరు జట్లు తమ డిఫెన్స్‌ను బలోపేతం చేశాయి. రెండు జట్ల రక్షణ శ్రేణి అప్రమత్తంగా ఉండటంతో సెకండ్ హాఫ్‌లో ఒక్క గోల్ కూడా నమోదు కాలేదు. దీంతో మ్యాచ్ చివరి వరకు 1-1 తోనే నిలిచింది. ఈ డ్రాతో ఇరు జట్లు చెరో పాయింట్‌ను పంచుకున్నాయి. అలాగే వరల్డ్ కప్ చరిత్రలో 1934 నుండి సాగుతున్న తన అజేయ ఓపెనింగ్ రికార్డును బ్రెజిల్ మరోసారి కాపాడుకుంది.

# కామన్‌వెల్త్ స్క్వాడ్‌లో నీరజ్ చోప్రా
# గురిందర్వీర్ సింగ్‌కూ చోటు




టాలీవుడ్ స్టార్ కపుల్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నల అభిమానులకు సరికొత్త సర్‌ప్రైజ్ లభించింది. గత కొన్నేళ్లుగా ప్రేమలో ఉండి, ఈ ఏడాది ఫిబ్రవరిలో వివాహ బంధంతో ఒకటైన ఈ జంటకు సంబంధించి ఒక ఆసక్తికర వార్త నెట్టింట వైరల్‌గా మారింది. సాధారణంగా హీరోయిన్లు పెళ్లి తర్వాత భర్త పేరునో లేదా వారి ఇంటిపేరునో తమ పేరు పక్కన చేర్చుకోవడం చూస్తుంటాం. అయితే, వివాహం తర్వాత కూడా రష్మిక తన సోషల్ మీడియా ఖాతాల్లో పాత పేరునే కొనసాగించడంతో, ఆమె పేరు మార్చుకోరని అందరూ భావించారు. కానీ, తాజాగా రష్మిక అందరి అంచనాలను పటాపంచలు చేస్తూ భర్త ఇంటిపేరును తన పేరుకు జోడించి అఫీషియల్‌గా ప్రకటించారు. ఈరోజు విజయ్ దేవరకొండతో కలిసి రష్మిక తన అత్తగారి సొంతూరైన నాగర్‌కర్నూల్ జిల్లా తుమ్మన్‌పేట గ్రామాన్ని సందర్శించారు. అక్కడ 'ది దేవరకొండ ఫౌండేషన్' ఆధ్వర్యంలో 2026 విద్యా సంవత్సరానికి గానూ 9, 10వ తరగతుల్లో అత్యుత్తమ మార్కులతో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉపకారవేతనాలు (స్కాలర్‌షిప్స్) అందించే కార్యక్రమం జరిగింది. అయితే ఈ వేదికపై రష్మిక మాట్లాడుతూ తనను తాను మొదటిసారిగా 'రష్మిక మందన్న దేవరకొండ'గా పరిచయం చేసుకుని అక్కడి వారందరినీ ఆనందంలో ముంచెత్తారు. ఈ రోజు మీ ముందు ఇలా మాట్లాడటం చాలా సంతోషంగా ఉందన్న ఆమె, కష్టపడి మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. జీవితంలో గెలుపోటములు సహజమని, ప్రతి అనుభవం నుండి పాఠాలు నేర్చుకుంటూ, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యార్థులకు హితవు పలికారు. బహిరంగ వేదికపై రష్మిక తన పేరును మార్చి పలకడం ఇదే తొలిసారి కావడంతో ప్రస్తుతం వైరల్‌గా మారింది.

# ధీరజ్, కుంకుమ్ పసిడి గురి
# షాక్ తిన్న కొరియా ఆర్చర్లు

అంతర్జాతీయ వేదికపై భారత ఆర్చరులదరగొట్టారు. ప్రతిష్ఠాత్మక వరల్డ్‌కప్ ఆర్చరీలో ధీరజ్ బొమ్మదేవర, కుంకుమ్ మొహెంద్ పసిడి గురితో దేశం గర్వించేలా చేశారు. ఆదివారం జరిగిన రికర్వ్ మిక్స్‌డ్ ఫైనల్లో దక్షిణ కొరియా జంటకు షాకిచ్చిన ధీరజ్, 17 ఏళ్ల కుంకుమ్ స్వర్ణ పతకంతో మెరిశారు. దాంతో, ఒలింపిక్ ఛాంపియన్ అయిన కొరియా ఆర్చర్లు వెండితో సరిపెట్టుకున్నారు. అంటల్యాలో జరిగిన వరల్డ్ కప్ ఆర్చరీలో భారత పతకం ఆశలు మోసిన ధీరజ్ బొమ్మదేవర, కుంకుమ్ మొహెద్ ఫైనల్లో చెలరేగిపోయారు. ఒలింపిక్ విజేతలైన కొరియా జంట కిమ్ జె డియోక్ ఓహ్ ఎ జిన్‌ను మట్టికరిపించారు.



రికర్వ్ మిక్స్‌డ్ ఆర్చరీలో 5-1(37-36, 37-36, 39-39)తో ప్రత్యర్థిని నిలువరించి దేశానికి గోల్డ్ మెడల్ సాధించారు.

# పాకిస్థాన్ క్రికెటర్లకు 'షేక్‌హ్యాండ్'
## ఇస్తారా భారత కెప్టెన్ రియాక్షన్ ఇదే



మహిళల టీ20 ప్రపంచకప్‌లో భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌కు వేళైంది. ఇంగ్లండ్ వేదికగా మరికొన్ని గంటల్లో చిరకాల ప్రత్యర్థులు అమీతుమీ తేల్చుకోనున్నాయి. ఆరంభ పోరులో విజయంపై కన్నేసిన ఇరుజట్ల మధ్య ఫైట్ ఆసక్తికరంగా సాగనుంది. అయితే.. ఈ మ్యాచ్ ఫలితం కంటే టాస్ వేళ దాయాదులు కరచాలం చేసుకుంటారా లేదా అనేది ఉత్కంఠ రేపుతోంది. మ్యాచ్‌కు ముందు మీడియా సమావేశంలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ను విలేకరులు షేక్‌హ్యాండ్ ఉంటుందా అని ప్రశ్నించారు. టాస్‌కు ముందే ఆ విషయాన్ని బహిర్గతం చేయడం ఇష్టంలేని హర్మనప్రీత్ ఏమీ పట్టనట్టు వ్యవహరించింది. టోర్నీ ఏదైనా భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌కు ఉండే క్రేజే వేరు. క్రికెట్ లోకం అమితాసక్తి కనబరిచే దాయాదుల సమరం మరికాసేపట్లో ఇంగ్లండ్ నేలపై మొదలవ్వనుంది. అది కూడా టీ20 ప్రపంచకప్‌లో తొలి మ్యాచ్. అయినప్పటికీ ఈ మ్యాచ్‌లో పాక్ క్రికెటర్లతో భారత అమ్మాయిలు షేక్‌హ్యాండ్ చేస్తారా? అనేది ఇంకా ఖరారవ్వలేదు. ఇదే విషయాన్ని రాబట్టేందుకు మీడియా సమావేశంలో విలేకరులు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌ను ప్రశ్నించగా.. తను మాత్రం సమాధానమిచ్చేందుకు తిరస్కరించింది.

## భారత క్రికెట్ చరిత్రలో సరికొత్త రికార్డు సృష్టించిన హిట్‌మ్యాన్



టీమిండియా స్టార్ బ్యాటర్, మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ అరుదైన రికార్డు సాధించాడు. టీమిండియా తరఫున వన్డే మ్యాచ్ ఆడిన అత్యధిక వయస్కుడిగా రికార్డు క్రియేట్ చేశాడు. అఫ్ఘానిస్థాన్‌తో ధర్మశాల వేదికగా జరుగుతున్న తొలి వన్డేలో బరిలోకి దిగిన రోహిత్ శర్మ.. భారత క్రికెట్ చరిత్రలో అత్యధిక వయసులో వన్డే మ్యాచ్ ఆడిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. ఈ క్రమంలోనే మోహిందర్ అమర్‌నాథ్‌ను అధిగమించాడు. గతంలో ఈ రికార్డు టీమిండియా మాజీ ప్లేయర్, 1983 వన్డే ప్రపంచకప్ విజేత జట్టు సభ్యుడు మొహిందర్ అమర్‌నాథ్ పేరిట ఉంది. ఆయన 39 ఏళ్ల 36 రోజుల వయసులో 1989లో తన కెరీర్‌లో చివరి వన్డే మ్యాచ్ ఆడారు. తాజాగా ఈ రికార్డును హిట్‌మ్యాన్ అధిగమించాడు. అఫ్ఘానిస్థాన్‌తో ధర్మశాలలో జరుగుతున్న తొలి వన్డేలో రోహిత్.. 39 ఏళ్ల 44 రోజుల వయస్సుతో బరిలోకి దిగాడు. 2007లో టీమిండియా తరఫున తొలి మ్యాచ్ ఆడిన రోహిత్.. 19 ఏళ్లుగా జట్టులో కొనసాగుతున్నాడు.

# మహిళల టీ20 ప్రపంచకప్
# పాక్‌ను చిత్తు చేసిన భారత్..

- మహిళల టీ20 ప్రపంచకప్‌లో పాక్‌పై భారత్ ఘన విజయం
- అద్భుత హాఫ్ సెంచరీతో మెరిసిన స్మృతి మంధాన
- కేవలం 10 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టిన దీప్తి శర్మ
- మొదట బ్యాటింగ్ చేసి 170 పరుగులు చేసిన భారత్
- 106 పరుగులకే కుప్పకూలి చిత్తయిన పాకిస్థాన్





ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో భారత జట్టు తమ జైత్రయాత్రను ఘనంగా ప్రారంభించింది. తమ చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ సేన 64 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత జట్టు బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. ఓపెనర్ స్మృతి మంధాన (68) అద్భుత హాఫ్ సెంచరీతో రాణించగా, ఆల్ రౌండర్ దీప్తి శర్మ (5/10) బంతితో మాయ చేసి పాక్ పతనాన్ని శాసించింది. 171 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్‌కు ఆరంభంలో మంచి భాగస్వామ్యం లభించింది. ఓపెనర్ మునీబా అలీ (41) నిలకడగా ఆడుతూ జట్టును ఆదుకునే ప్రయత్నం చేసింది. తొలి పవర్‌ప్లేలో పాక్ ఒక వికెట్ నష్టానికి 52 పరుగులు చేసి గట్టి పోటీ ఇచ్చేలా కనిపించింది. అయితే, స్పిన్నర్ దీప్తి శర్మ రంగంలోకి దిగాక మ్యాచ్ స్వరూపమే మారిపోయింది. తన స్పిన్ మాయాజాలంతో పాక్ బ్యాటింగ్ ఆర్డర్‌ను కుప్పకూల్చింది. కేవలం 4 ఓవర్లలో 10 పరుగులు మాత్రమే ఇచ్చి ఏకంగా 5 వికెట్లు పడగొట్టింది. ఆమె ధాటికి మునీబా అలీ తప్ప మిగతా బ్యాటర్లంతా ఒకరి తర్వాత ఒకరుగా పెవిలియన్‌కు క్యూ కట్టారు. దీప్తికి తోడుగా యువ బౌలర్ శ్రీ చరణి 3 వికెట్లు, షఫాలీ వర్మ ఒక వికెట్ పడగొట్టడంతో పాక్ ఇన్నింగ్స్ 17 ఓవర్లలో 106 పరుగులకే ముగిసింది. ఈ విజయంతో భారత్ ప్రపంచకప్‌లో శుభారంభం చేసింది. బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో మొదట టాస్ గెలిచిన భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. తొలి ఓవర్‌లోనే షఫాలీ వర్మ (6) వికెట్ కోల్పోయినప్పటికీ, స్మృతి మంధాన తన క్లాస్ బ్యాటింగ్‌తో ఇన్నింగ్స్‌ను నిలబెట్టింది. కేవలం 44 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సర్లతో 68 పరుగులు చేసి జట్టుకు గట్టి పునాది వేసింది. ఆమెకు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (36) చక్కటి సహకారం అందించి మూడో వికెట్‌కు 91 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. ఆఖరి ఓవర్లలో వికెట్ కీపర్ రిచా ఘోష్ (17 బంతుల్లో 34; 5 ఫోర్లు, 1 సిక్సర్) విధ్వంసకర బ్యాటింగ్‌తో స్కోరు బోర్డును పరుగులు పెట్టించింది. దీంతో భారత జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 170 పరుగుల భారీ స్కోరు చేసింది. పాక్ బౌలర్లలో ఫాతిమా సనా, సాదియా ఇక్బాల్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు.




# ఓ సుకుమారి... టీజర్ విడుదల

తిరువీర్, ఐశ్వర్య రాజేశ్ జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'ఓ..! సుకుమారి'. భరత్‌దర్శన్ దర్శకుడు. గంగా ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై తెరకెక్కుతున్న చిత్రమిది. మహేశ్వరరెడ్డి మూలి నిర్మిస్తున్నారు. దాదాపు చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా శనివారం టీజర్ విడుదలైంది. ఒక్క నిజం దాచి పెట్టి కథానాయకుడిగా పెళ్లి చేస్తే ఏం జరిగిందన్న ఆసక్తికర అంశానికి వినోదాన్ని జోడించి ఈ మూవీని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. ఝాన్సీ, మురళీధర్‌గౌడ్, ఆనంద్, అంజిమామ, శివానంద్, కోట జయరామ్ తదితరులు నటిస్తున్నారు.

# 'మెగా158' సెట్స్‌లో సందడి..

## నటి నివేదా పేతురాజ్ కోసం కేక్ కటింగ్

మెగాస్టార్ చిరంజీవి హీరోగా, యువ దర్శకుడు బాబీ కొల్లి దర్శకత్వంలో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం చవీవస్త్రు158. ఈ సినిమా సెట్స్‌లో నటి నివేదా పేతురాజ్‌కు చిత్ర యూనిట్ ఒక స్పెషల్ సర్ప్రైజ్ ఇచ్చింది. నివేదా సినీ రంగంలోకి అడుగుపెట్టి పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆమె కోసం ప్రత్యేకంగా కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అభినందనలు తెలిపింది. ఈ వేడుకకు సంబంధించిన వీడియోను నివేదా తన ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. అందులో ఆమె సహనటి అనస్వర రాజన్‌తో పాటు ఇతర చిత్ర బృంద సభ్యులకు కేక్ తినిపిస్తూ కనిపించారు.

'ఒరు నాల్ కూతు' అనే తమిళ చిత్రంతో సినీ రంగ ప్రవేశం చేసిన నివేదా పేతురాజ్, దశాబ్ద కాలంగా తన కెరీర్‌లో విజయవంతంగా కొనసాగుతున్నారు. ఈ మైలురాయిని పురస్కరించుకుని 'మెగా158' టీం ఆమెను గౌరవించడం విశేషం. ఇటీవలే ఈ సినిమాకు సంబంధించిన ఒక కీలక షెడ్యూల్ తమిళనాడులోని పొల్లాచ్చిలో విజయవంతంగా పూర్తయింది. ఈ షెడ్యూల్‌లో చిరంజీవితో పాటు ఇతర ప్రధాన తారాగణంపై ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరించినట్టు దర్శకుడు బాబీ కొల్లి తెలిపారు.





'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత చిరంజీవి, బాబీ కొల్లి కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో చవీవస్త్రు158పై భారీ అంచనాలు నెలకొన్నాయి. కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కె నారాయణ నిర్మిస్తున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో యువ నటి అనస్వర రాజన్ మరో కీలక పాత్రలో నటిస్తోంది. ఈ సినిమా కోసం మెగాస్టార్ చిరంజీవి జిమ్‌లో తీవ్రంగా శ్రమిస్తున్న వీడియోను ఇటీవలే విడుదల చేసిన సంగతి తెలిసిందే.

ఈ చిత్రానికి స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ థమన్ సంగీతం అందిస్తుండగా, 'జైలర్', 'డాకు మహారాజ్' వంటి చిత్రాలకు పనిచేసిన విజయ్ కార్తీక్ కన్నన్ సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరిస్తున్నారు. కొల్ల అవినాష్ ఆర్ట్ డైరెక్టర్‌గా, ఆంటోనీ రూబెన్ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు.





# వందే భారత్‌లో ప్రయాణం..

## ఎమోషనల్ అయిన సోనూ సూద్

ప్రముఖ సినీ నటుడు సోనూ సూద్ ఇటీవల వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తూ తన పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా భారతీయ రైల్వే సాధించిన ప్రగతిని ప్రశంసిస్తూ సోషల్ మీడియా వేదికగా తన అనుభవాలను పంచుకున్నారు.ప్రస్తుతం వందే భారత్ రైలులో ప్రయాణిస్తున్నానని పేర్కొన్న సోనూ సూద్, దేశంలోని రైల్వే వ్యవస్థ ఇంతగా అభివృద్ధి చెందడం గర్వకారణమని అన్నారు. రైలులోని ఆధునిక సౌకర్యాలు, నాణ్యమైన ఆహారం, సిబ్బంది ప్రవర్తన, ప్రయాణికులకు అందిస్తున్న సేవలు తనను ఎంతో ఆకట్టుకున్నాయని తెలిపారు.ఈ ప్రయాణం తన మొదటి రైలు ప్రయాణాన్ని గుర్తు చేసిందని ఆయన చెప్పారు. నాగ్‌పూర్‌లో చదువు పూర్తి చేసిన తర్వాత నటుడు కావాలనే కలతో ముంబైకి వెళ్లిన రోజులను గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో రైళ్లలో రిజర్వేషన్ కూడా దొరకక, పాడవాటి కంప్యూటర్ పేపర్లను మడతపెట్టి జనరల్ బోగీల్లో ప్రయాణించేవాళ్లమని తెలిపారు. రాత్రిళ్లు పడుకోవడానికి చోటు లేక రైలు టాయిలెట్‌ల దగ్గర నేలపై పేపర్లు పరుచుకుని నిద్రించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని చెప్పారు.అప్పటికీ, ఇప్పటికీ ఎంతో మార్పు వచ్చిందని, వందే భారత్ వంటి అత్యాధునిక రైళ్లను నడిపే స్థాయికి భారతీయ రైల్వే చేరుకోవడం గొప్ప విషయమని సోనూ సూద్ కొనియాడారు.

# హిట్ అండ్ రన్ ..క్రైమ్ థ్రిల్లర్




సంజయ్ రావ్, నటాషా సింగ్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న చిత్రం 'హిట్ అండ్ రన్'. క్రైమ్, థ్రిల్లర్ జానర్‌లో రాబోతున్న ఈ సినిమాను సతీష్ రెడ్డి అల్లం, కె. శేఖర్ నిర్మిస్తున్నారు. ఈ మూవీకి సాయి కృష్ణ సాగర్ దర్శకత్వం వహిస్తున్నారు. రీసెంట్‌గా రిలీజ్ చేసిన సంజయ్ రావ్ పాత్ర, ఫస్ట్ లుక్ పోస్టర్ అందరినీ ఆకట్టుకున్నాయి. 'హిట్ అండ్ రన్' కాన్సెప్ట్ తెలిసేలా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ అందరిలోనూ అంచనాలు పెంచేసింది. తాజాగా రకుల్ ప్రీత్ సింగ్ 'హిట్ అండ్ రన్' సినిమాలోని హీరోయిన్ పాత్రకు సంబంధించిన లుక్‌ను రివీల్ చేశారు. నటాషా సింగ్ ఈ సినిమాలో రిపోర్టర్ సాక్షి అనే పాత్రలో కనిపించనున్నారు. పోస్టర్‌లో కనిపిస్తున్న కారు, వెనకాల ఉన్న డీటైల్స్ అన్నీ కూడా ఇంట్రెస్టింగ్‌గా ఉన్నాయి. ఇక హీరోయిన్ లుక్ కూడా చాలా డిఫరెంట్‌గా కనిపిస్తోంది. త్వరలోనే మేకర్స్ 'హిట్ అండ్ రన్' టీజర్‌తో అందరినీ మెస్మరైజ్ చేయనున్నారు. ఈ సినిమాకి ప్రిన్స్ హెన్రీ సంగీతాన్ని అందిస్తున్నారు. డి. వెంకట్ ప్రభు ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. ఇదిలా ఉంటే... ఇప్పటికే మోడల్‌గా రాణిస్తూ, పలు కమర్షియల్ యాడ్స్ లో నటిస్తున్న నటాషా సింగ్ తెలుగులో 'హైలెస్సో' మూవీలోనూ యాక్ట్ చేస్తోంది. సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న ఈ మూవీలో నటాషాతో పాటు నక్ష శరణ్ హీరోయిన్ నటిస్తోంది. అలానే అక్షర గౌడ కీలక పాత్ర పోషిస్తోంది. 'హైలెస్సో' మూవీ తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ భాషల్లోనూ విడుదల కానుంది. 'హిట్ అండ్ రన్, హైలెస్సో' చిత్రాలతో నటాషా ఎలాంటి గుర్తింపు తెచ్చుకుంటుందో చూడాలి.

# కలెక్షన్లలో దూసుకెళ్తున్న పెద్ది

## ఏకంగా రూ.366 కోట్ల గ్రాస్ వసూళ్లు

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా నటించిన 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద విజయవంతమైన ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. దర్శకుడు బుచ్చిబాబు సన తెరకెక్కించిన ఈ ఎమోషనల్ స్పోర్ట్స్ డ్రామా ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ పొందుతూ భారీ వసూళ్లతో దూసుకుపోతోంది. విడుదలైన తొలి రోజు నుంచే పాజిటివ్ రెస్పాన్స్ అందుకున్న ఈ చిత్రం ఇప్పుడు రామ్ చరణ్ కెరీర్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన సోలో చిత్రంగా నిలిచే దిశగా అడుగులు వేస్తోంది.ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా సంచలన వసూళ్లు నమోదు చేసిన 'పెద్ది' తాజాగా మరో కీలక మైలురాయిని అందుకుంది. సినిమా విడుదలై తొమ్మిది రోజులు పూర్తయిన సందర్భంగా చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా కలెక్షన్ల వివరాలను ప్రకటించింది. మేకర్స్ వెల్లడించిన సమాచారం ప్రకారం, 'పెద్ది' ప్రపంచవ్యాప్తంగా తొలి తొమ్మిది రోజుల్లో ఏకంగా రూ.366 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. ఈ భారీ వసూళ్లతో రామ్ చరణ్ కెరీర్‌లో 'పెద్ది' రెండో అతిపెద్ద గ్రాసర్‌గా నిలిచింది. ముఖ్యంగా సోలో హీరోగా చరణ్ నటించిన చిత్రాల్లో అత్యధిక వసూళ్లు రాబట్టిన సినిమాగా ఇది రికార్డు సృష్టించింది. గ్రామీణ నేపథ్యం, క్రీడా అంశాలు, భావోద్వేగాలతో కూడిన కథ ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి సినిమాకు మంచి ఆదరణ లభిస్తోంది.ప్రస్తుతం వీకెండ్ బుకింగ్స్ కూడా ఆశాజనకంగా ఉన్నట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. 'పెద్ది' త్వరలోనే రూ.400 కోట్ల గ్రాస్ క్లబ్‌లోకి చేరడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.




# హాలీవుడ్‌లో మైఖేల్ మూవీ చరిత్ర

## సుమారు రూ. 8,673 కోట్ల భారీ వసూళ్లు

పాప్ సింగర్ మైఖేల్ జాక్సన్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన బయోపిక్ 'మైఖేల్' ప్రపంచవ్యాప్తంగా సరికొత్త రికార్డులు సృష్టిచింది. ఇప్పటివరకు మ్యూజిక్ బయోపిక్ చిత్రాలలో అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాగా ఉన్న 'బోహేమియన్ రాప్సోడి' రికార్డును ఈ చిత్రం తాజాగా దాటేసింది. హాలీవుడ్ మీడియా కథనాల ప్రకారం, 'మైఖేల్' సినిమా ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా 911.9 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 8,673 కోట్లు) భారీ వసూళ్లను రాబట్టింది. దీంతో గతంలో 910.9 మిలియన్ డాలర్ల లైఫ్‌టైమ్ కలెక్షన్లతో అగ్రస్థానంలో ఉన్న 'బోహేమియన్ రాప్సోడి'ని ఇది వెనక్కి నెట్టి మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. మరోవైపు 2022లో వచ్చిన ఎల్విస్ ప్రెస్లీ బయోపిక్ 'ఎల్విస్' రికార్డులను కూడా ఈ చిత్రం బద్దలు కొట్టింది. ఈ సినిమాకు ఆంటోయిన్ ఫుక్వా దర్శకత్వం వహించగా.. జాక్సన్ మేనల్లుడు జాఫర్ జాక్సన్ టైటిల్ రోల్‌లో నటించాడు. ఈ చిత్రం ప్రస్తుతం అమెజాన్ ప్రైమ్ వీడియోలో రెంటల్ విధానంలో స్ట్రీమింగ్ అవుతుంది.



# పేదరికం విద్యకు అడ్డు కాకూడదు

**విద్యావకాశాలను అందిపుచ్చుకుంటే ఉజ్వల భవిష్యత్తు**

**మైనారిటీలు అన్ని రంగాల్లో రాణించాలి**

**మైనారిటీల సంక్షేమానికి 'కూటమి' కృషి**

**మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**తాలీమ్-ఏ-హునర్ పథకం క్రింద రెసిడెన్షియల్ ఇంటర్మీడియట్ కు ఎంపికైన విద్యార్థులకు అడ్మిషన్ పత్రాలు అందజేత**




**అమరావతి, జూన్14( రిపబ్లిక్ న్యూస్) :**
పేదరికం విద్యకు అడ్డు కాకూడదని,విద్యారంగంలో అమలవుతున్న అన్ని పథకాలను, అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే యువతకు ఉజ్వల భవిష్యత్తు ఏర్పడుతుందని మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. ఏపీ మైనారిటీ సంక్షేమ శాఖ, వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో పేదరికం విద్యకు అడ్డు కాకూడదనే ఉద్దేశ్యంతో ప్రవేశపెట్టిన తాలీమ్ -ఏ-హునర్ పథకం క్రింద ఉచిత కార్పోరేట్ రెసిడెన్షియల్ ఇంటర్ విద్యకు ఎంపికైన విద్యార్థులకు అడ్మిషన్ పత్రాలు అందజేత కార్యక్రమం ఆదివారం జరిగింది. విజయవాడ నగరంలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య వారి కళాక్షేత్రంలో వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా మంత్రి ఎన్ఎండి ఫరూక్, రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల సలహాదారుడు ఎంఎ షరీఫ్, ఎంపీ కేశినేని చిన్ని, విజయవాడ ఈస్ట్ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్, ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారూక్ శుబ్లి, మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ముస్తాక్ అహమ్మద్, నూర్ భాషా కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, షేక్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్, పాఠశాల విద్యా కమీషనర్ తమీమ్ అన్సారియా, విజయవాడ ట్రాఫిక్ డీసీపీ శిరీన్ బేగం, మాజీ ఎం ఎల్ సి ఇక్బాల్, వక్ఫ్ బోర్డు సభ్యులు, ముతవల్లీలు, యు ట్యూబ్ ఇన్ఫ్లుయెన్సర్ సిరాజ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ ప్రసంగిస్తూ మైనారిటీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని అన్నారు. మైనారిటీ విద్యార్థులకు ఉన్నత విద్యాభ్యాసానికి అవసరమయ్యే అన్ని రకాల పథకాల అమలుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, ఐటీఐ లు, పాలిటెక్నిక్ లు, హాస్టళ్లు,సీఈడియం ను ముఖ్యమంత్రి చంద్రబాబు మైనారిటీల విద్యాభ్యున్నతి కోసం ఏర్పాటు చేశారన్నారు. మైనారిటీ కుటుంబాల్లోని పేద, ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి ఇంటర్ విద్యను అందించేందుకు తాలీమ్-ఏ-హునర్ పథకం కింద నిర్వహించిన ప్రవేశ పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన లభించిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 7000 కు పైగా మైనారిటీ విద్యార్థులు ప్రవేశ పోటీ పరీక్షకు హాజరయ్యారని పేర్కొన్నారు. ఈ పరీక్షలో అత్యంత ప్రతిభ కనబరిచిన 250 మంది విద్యార్థులకు ఉచిత కార్పోరేట్ రెసిడెన్షియల్ ఇంటర్ విద్యను నీట్, ఐఐటీ జేఈఈ కోచింగ్ తో పాటు అందించడం జరుగుతుందన్నారు. డిగ్రీ,పీజీ, లతోపాటు వైద్య విద్య, సాంకేతిక విద్య, ఇతర జాతీయస్థాయి యూపీఎస్సీ పోటీ పరీక్షలు, గ్రూప్ -1 తదితర పరీక్షలకు ఇంటర్ స్థాయిలోనే గట్టి పునాది ఏర్పడడానికి అవకాశం ఉందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. మైనారిటీలలో నిరక్షరాస్యత ఎక్కువగా ఉందని, ఈ విద్యావకాశాలను అందిపుచ్చుకుని అన్ని రంగాలలో వారు రాణించాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ పథకాన్ని రూపొందించి అమలుచేస్తున్న వక్ఫ్ బోర్డు చైర్మన్ అజీజ్ ని ప్రశంసించారు. అనంతరం ఉచిత కార్పొరేట్ స్థాయి ఇంటర్ విద్యకు ఎంపికైన విద్యార్థులకు అడ్మిషన్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ శాఖ, వక్ఫ్ బోర్డు అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# ప్రపంచ రక్త దాతల దినోత్సవం - రక్తదాన శిబిరం నిర్వహణ

**- రక్తదానం చేసిన శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు**

**-నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, విజయ బ్లడ్ బ్యాంక్ నిర్వహణలో**




**నంద్యాల జూన్ 14 (రిపబ్లిక్ న్యూస్) :**
ఆదివారం ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో,విజయ బ్లడ్ బ్యాంక్ నిర్వహణలో, స్థానిక శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ లో రక్తదాన శిబిరం, రక్తదానం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 20 మంది రక్తదానం చేయడమే కాకుండా, పలువురు విద్యార్థులు ఎప్పుడు అవసరమైతే అప్పుడు వచ్చి రక్తదానం చేయడానికి అంగీకరించారు. శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్, సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు మౌలాలి రెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానం చేసిన రక్త దాతలకు ప్రశంసా పత్రం, పండ్లు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేశుల నాగరాజు, నంద్యాల లయన్స్ క్లబ్ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా, కోశాధికారిగా ఎన్నుకోబడిన సందీప్, మేడా చంద్రశేఖర్, సురేష్, రక్తదాన శిబిరా నిర్వాహకుడు దాదా, విజయ బ్లడ్ బ్యాంక్ ప్రతినిధి నజీర్,జిల్లా టీవీ టెక్నీషియన్స్ అసోసియేషన్ అధ్యక్షులు కన్నయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మౌలాలి రెడ్డి మాట్లాడుతూ యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలని తద్వారా ఒక వ్యక్తి ప్రాణాలు కాపాడడానికి అవకాశం ఏర్పడుతుందని అన్నారు. రక్తదానంపై ఉన్న ఆపోహలు తొలగించుకోవాలని కోరారు.

# పంచభాషా కవి సమ్మేళనంలో సాహిత్య సౌరభాలు

**దక్షిణ భారత భాషల కవుల కవితా విహారం -అనంతపురం కవులకు ఘన సన్మానం**





**అనంతపురం / బెంగళూరు, జూన్ 14,(రిపబ్లిక్ న్యూస్):**
ద్రావిడ భాషల అనువాద సంఘం ఆధ్వర్యంలో బెంగళూరులో నిర్వహించిన పంచభాషా కవి సమ్మేళనం సాహిత్య రసజ్ఞులను అలరించింది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, తులు భాషలకు చెందిన ప్రముఖ కవులు పాల్గొని తమ కవితా ప్రతిభను ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమంలో ప్రముఖ కన్నడ కవి హెచ్. దుండిరాజ్, తమిళ కవయిత్రులు డా. నలర్విలి, జి. వేదివళగి దేవసాగయం, మలయాళ కవయిత్రి డా. సుష్మా శంకర్, తులు కవయిత్రి మాయా బి. నాయర్, తెలుగు కవి మాల్యాద్రి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.అనంతరం నిర్వహించిన కవి సమ్మేళనంలో దక్షిణ భారత భాషలకు చెందిన సుమారు 40 మంది కవులు తమ సాహిత్య సృజనలను వినిపించి సభికులను ఆకట్టుకున్నారు. భాషలు వేరైనా భావాలు ఒకటేనని, సాహిత్యం ప్రజలను ఏకం చేసే శక్తిగా నిలుస్తుందని కవులు అభిప్రాయపడ్డారు.అనంతపురం జిల్లాకు చెందిన మధురశ్రీ, లీలా మనోహర్, నాగముని, గుడిపాటి సూర్యనారాయణ ఈ కవి సమ్మేళనంలో పాల్గొని తమ కవిత్వంతో ప్రత్యేక గుర్తింపు పొందారు. అనంతరం నిర్వహించిన సన్మాన సభలో పాల్గొన్న కవులందరినీ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.

# నేటి నుంచి ఇంటింటికి బీఎల్వోలు..

**ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రారంభం**

**జూన్ 15 నుంచి జూలై 14 వరకు ఎన్యూమరేషన్ ప్రక్రియ**

**అవసరమైన పత్రాలు, ఫొటోలు సిద్ధంగా ఉంచుకోవాలని ఈఆర్వో చల్లా ఓబులేసు సూచన**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 14)**
భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)-2026 కార్యక్రమంలో భాగంగా సోమవారం నుంచి బూత్ లెవల్ అధికారులు (బీఎల్వోలు) ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేయనున్నట్లు కర్నూలు నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి, నగరపాలక కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు.
ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, జూన్ 15 నుంచి జూలై 14 వరకు ఈ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. ప్రతి ఇంటికి సంబంధిత బీఎల్వోతో పాటు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు కూడా వస్తారని తెలిపారు.
ప్రతి ఓటరుకు రెండు ఎన్యూమరేషన్ ఫారాలు అందజేయబడతాయని, అందులో 2002 సంవత్సరంలో ఓటరు లేదా వారి తల్లిదండ్రులు, తాతలు, అమ్మమ్మలు ఏ జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గం, పోలింగ్ కేంద్రం, పార్ట్ నంబర్, వరుస నంబర్లో నమోదై ఉన్నారో వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందని వివరించారు.
అదేవిధంగా రెండు హాఫ్ సైజు ఫొటోలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఫారాలు స్వీకరించిన అనంతరం బీఎల్వో ఒక ఫారంపై సంతకం చేసి ఎక్నాలెడ్జ్మెంట్గా తిరిగి ఓటరుకు అందజేస్తారని పేర్కొన్నారు.కాబట్టి ఓటర్లు తమ ఈపిక్ కార్డులు, కుటుంబ సభ్యుల పాత ఓటరు వివరాలు, అవసరమైన పత్రాలు మరియు రెండు ఫొటోలను ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.
బీఎల్వోలు కోరిన సమాచారం, పత్రాలను అందించి ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమానికి పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు.ప్రజలు సరైన సమాచారాన్ని అందించడం ద్వారా పారదర్శకమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా రూపకల్పనకు తోడ్పడాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. అలాగే ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు లేదా తొలగింపులు అవసరమైతే సంబంధిత బీఎల్వోలు లేదా ఎన్నికల అధికారులను సంప్రదించాలని సూచించారు.

# యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

**: సెట్కూరు సీఈవో డా. వేణుగోపాల్**

**కర్నూలులో జిల్లాస్థాయి యోగాంధ్ర పోటీల ఘన ప్రారంభం రాష్ట్ర స్థాయి పోటీలకు ప్రతిభావంతులు ఎంపిక**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 14)**
విద్యార్థులు ప్రతిరోజూ కొంత సమయాన్ని యోగా సాధనకు కేటాయించడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతమైన జీవనాన్ని కొనసాగించవచ్చని సెట్కూరు ముఖ్య కార్యనిర్వహణాధికారి డా. వేణుగోపాల్ అన్నారు. ఆదివారం కర్నూలులోని జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన జిల్లాస్థాయి యోగాంధ్ర పోటీలను ఆయన ఘనంగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా డా. వేణుగోపాల్ మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు శారీరక, మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, యోగా ద్వారా ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవచ్చని తెలిపారు. యోగాంధ్ర వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు.
అనంతరం జిల్లా పరిషత్ సీఈవో రమణారెడ్డి మాట్లాడుతూ, యోగాను కేవలం వ్యాయామంగా కాకుండా జీవన విధానంగా అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు తమకు లభించే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి యోగాంధ్ర పోటీలకు పంపనున్నట్లు తెలిపారు.
పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో రమణారెడ్డి, డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, ఆయుష్ నోడల్ అధికారి డా. అమర్నాథ్, రాష్ట్ర యోగా సంఘం కార్యదర్శి అవినాష్ శెట్టి, ఆయుష్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా. ప్రసాద్, జిల్లా యోగా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నేషనల్ యోగా జడ్జి డా. ముంతాజ్ బేగం, మునిస్వామి, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# లారీ ఢీకొని యువకుడు మృతి, కామ్రేడ్ల ధర్నా.





**రైల్వే కోడూరు జూన్ 14 రిపబ్లిక్ న్యూస్.**
రైల్వే కోడూరు టౌన్ కడప చెన్నై జాతీయ రహదారి ప్రైవేట్ మామిడికాయల మండి వద్ద ఆదివారం తెల్లవారుజామున లారీ ఢీకొని యువకుడు మృతి చెందాడు పేరు రవి వయసు సుమారు 25 సంవత్సరాలు, రవి మృతి పట్ల సిఐటియు జిల్లా నాయకులు సిహెచ్ చంద్రశేఖర్ పలువురు కామ్రేడ్లు ప్రభుత్వ చర్యల పట్ల నిరసన తెలియజేస్తూ రహదారిపై ధర్నా నిర్వహించారు ఈ ప్రైవేట్ మామిడికాయల బండిలో కార్మికులకు సరైన సౌకర్యం లో కల్పించకపోవడం సూచిని ఏమన్నారు వాళ్లు పడుకోవడానికి మౌలిక సదుపాయాల కల్పన లేమి కార్మికుల రక్షణ చర్యలు అధికారుల పర్యవేక్షణ లేకపోవడం ప్రమాదానికి కారణం అని చనిపోయిన వ్యక్తి రవి కుటుంబానికి 25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని కామ్రేడ్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, మృతిని కుటుంబానికి సహాయం చేయని యెడల ప్రజా ఉద్యమం చేపడతామని, అతని కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని వెంటనే ఆర్థిక సహాయం చేయాలని కామ్రేడ్లు కోరారు అనంతరం అనుమతులు లేని మామిడికాయల మండీలను తనిఖీ చేసి వాటిని మూసి చేయవలసిందిగా సంబంధిత అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో పలువురు మండల నియోజకవర్గ జిల్లా కామ్రేడ్లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com